APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | ఆదివారం | 22-12-2024 | సంపుటి : 15 | సంచిక : 163 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



## దూసుకొచ్చిన మృత్యువు

4లో



## చైన్‌స్నాచర్లపై ఉక్కుపాదం..

5లో



# మళ్లీ జీఎస్టీ బాదుడు..




- యూజ్డ్ కార్లపై జీఎస్టీ పెంపు!
- పాత కార్ల అమ్మకాలపై 18శాతం జీఎస్టీ బాదుడు
- పాప్‌కార్న్‌పై కొత్త పన్ను రేట్లు..!
- 1,500 వరకు ఉన్న దుస్తులపై 5% జీఎస్టీ
- 1,500 నుండి రూ.10,000 వరకు వస్త్రాలపై 18% జీఎస్టీ
- 10,000 కంటే ఎక్కువ విలువైన బట్టలపై 28% జీఎస్టీ
- షూస్, వాచీలపై పన్ను రేటు 28%కి పెంచాలని సిఫార్సు
- ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ పై 5%కి జీఎస్టీ తగ్గించె యోచన
- సైకిళ్లు, క్యాన్సర్ ఔషధాలపై జీఎస్టీ 5%కి తగ్గించాలని సిఫార్సు
- ఈ ప్రొడక్ట్స్ పై పన్నుల్లో మార్పులు
- 148 పదార్థాలపై ప్రతిపాదిత మార్పులు
- పలు వస్తువులపై పెరగనున్న జీఎస్టీ
- 2025-26 సంవత్సరానికి బడ్జెట్ రూపకల్పన
- రాజస్థాన్‌లో నిర్మలా సీతారామన్ అధ్యక్షతన సమావేశం

**న్యూఢిల్లీ - నీలగిరివార్త :** రాజస్థాన్ లోని జైసల్మేర్ లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరిగిన 55వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో బీమా ఉత్పత్తులకు జీఎస్టీ కి సంబంధించిన నిర్ణయంపై చర్చను వాయిదా వేశారు. అనంతరం పన్నుల ఫ్రేమ్ వర్క్ కు పలు అప్ డేట్స్ ను ప్రవేశపెట్టారు. 55వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో వివిధ రంగాలలో పన్ను రేట్లను సర్దుబాటు చేశారు. యూజ్డ్ కార్లు, ఎలక్ట్రిక్ వాహనాలపై చిన్న పెట్రోల్/డీజిల్ వాహనాలు, ఎలక్ట్రిక్ వాహనాలతో సహా పాత, ఉపయోగించిన కార్ల అమ్మకాలపై జీఎస్టీని 12 శాతం నుంచి 18 శాతానికి పెంచడానికి కౌన్సిల్ ఆమోదం తెలిపింది ఉప్పు, మసాలాలతో కూడిన పాప్ కార్న్ (అన్ ప్యాకేజ్డ్ అయితే) 5% జీఎస్టీని, ప్రీ-ప్యాకేజ్డ్ పాప్ కార్న్ పై 12% జీఎస్టీ, క్యారమెల్-కోటెడ్ పాప్ కార్న్ పై 18% పన్ను విధించాలని నిర్ణయించారు. ఫోర్టిఫైడ్ రైస్ కెర్నల్స్ తుది వినియోగంతో సంబంధం లేకుండా

మిగతా 2వ పేజీలో...

# పాత పాటే!



- బీఆర్ఎస్ పాలన కాలంపై సీఎం రేవంత్ విమర్శనాస్త్రాలు
- అసెంబ్లీ వేదికగా మరోమారు విపక్షంపై మాటల యుద్ధం
- పదేళ్ల కాలంంలో ఆర్థిక విధ్వంసం జరిగిందని మండిపాటు
- అప్పులతో రాష్ట్రాన్ని దవాళా తీయించారంటూ గరంగరం
- అబద్దాలతో ప్రజలను మోసం చేశారంటూ ఘాటు వ్యాఖ్యలు
- కాళేశ్వరం పేరుతో కూలేశ్వరం కట్టారంటూ సీఎం ధ్వజం
- రైతుభరోసాపై చర్చలో బీఆర్ఎస్‌ను అంటకాగిన రేవంత్
- సంధ్య థియేటర్ సంఘటనపైనా విరుచుకుపడ్డ వైనం
- బాధిత కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా చెల్లించేందుకు హామీ
- సంక్రాంతి తరువాత నుంచి రైతుభరోసా ఇస్తామని ప్రకటన
- రాళ్లు, రప్పలు, గుట్టలకు ఇవ్వబోమని ముఖ్యమంత్రి ఎద్దేవా

**హైదరాబాద్- నీలగిరివార్త :** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు హాట్ హాట్‌గా కొనసాగాయి. ఎప్పటిలాగే బీఆర్ఎస్ పాలనా కాలంపై తనదైన శైలిలో సీఎం రేవంత్‌రెడ్డి విరుచుకుపడ్డారు. రైతుబంధుపై చర్చ సందర్భంగా సిఎం రేవంత్ సహా, మంత్రులు, ఎమ్మెల్యేలు విపక్ష బిఆర్ఎస్ లక్ష్యంగా విమర్శలు గుప్పించారు. పదేళ్ల పాలనతో బిఆర్ఎస్ తెలంగాణను భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. తెలంగాణలో ఆర్థిక విధ్వంసం సృష్టించి,అభివృద్దిని అడ్డుకున్న బిఆర్ఎస్ పదేళ్ల పాలనపై సిఎం రేవంత్ రెడ్డి

మిగతా 2వ పేజీలో...

## రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

అర్హులైన భూమి ఉన్న వారికే రైతుభరోసా సంక్రాంతి తరవాత రైతుభరోసా అమలు గతంలోల రాళ్లూ రప్పలకు, రోడ్లకు ఇవ్వలేం అసెంబ్లీలో సీఎం రేవంత్

2లో

## సినిమా వాళ్లకు వేరే చట్టం ఉంటుందా ?



- సంధ్య థియేటర్ ఘటనపై సీఎం రేవంత్ విచారం
- బాధితులను పరామర్శించక పోవడంపై అసహనం
- ఇక మీదట అలాంటి ఆటలు సాగవని హెచ్చరిక

## బంగాళాఖాతంలో కొనసాగుతున్న వాయుగుండం

- ఉత్తరాంధ్ర వర్షాలపై సిఎం చంద్రబాబు సమీక్ష
- అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశం



**నీలగిరివార్త - ఏపీ ప్రతినిధి :** అల్పపీడన ప్రభావంతో ఉత్తరాంధ్రలో కురుస్తున్న భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలని సిఎం చంద్రబాబు ఆదేశించారు. సహాయక చర్యలకు సన్నద్ధంగా ఉండాలన్నారు. అల్పపీడన వర్షాలపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. సీఎంవో అధికారులు ఆయా జిల్లాల్లో ప్రస్తుత పరిస్థితులపై ముఖ్యమంత్రికి వివరించారు. కలెక్టర్లు, జిల్లా స్థాయిలో అధికారులు తీసుకుంటున్న చర్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. భారీవర్షాలు ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు.. స్కూళ్లకు సెలవు ప్రకటించినట్లు సీఎంకు వెల్లడించారు. కొన్ని ప్రాంతాల్లో పంటలు దెబ్బ తిన్నాయని.. వర్షాల అనంతరం పంటనష్టం వివరాలు సేకరించి రైతులకు సాయం అందేలా చూడాలని సీఎం ఆదేశించారు. భారీవర్షాల సమాచారాన్ని ఎప్పటికప్పుడు

మిగతా 2వ పేజీలో...

# రైతుబంధుపై అసత్య ప్రచారాలు

- 24 గంటలు ఉచిత కరెంట్ ఇస్తే రాజీనామా చేస్తా
- అసెంబ్లీలో అధికార పక్షంపై మాజీ మంత్రి కేటీఆర్ ఫైర్
- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కేటీఆర్ మధ్య మాటల యుద్ధం



**హైదరాబాద్- నీలగిరివార్త :** రైతులు సంతోషంగా ఉండటం ప్రస్తుత ప్రభుత్వానికి ఇష్టం లేదని, రైతుబంధుపై అబద్ధాలు ప్రచారం చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రైతు పచ్చబడితే కొందరికి కళ్లు ఎర్రబడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నదాత బాగుపడితే కొందరు ఓర్వలేకపోయారని మండిపడ్డారు. వందల ఎకరాలున్న రైతులకు, పెద్ద రైతులకు పెట్టుబడి సాయం ఇచ్చామని దుష్ప్రచారం చేశారన్నారు. అసెంబ్లీలో రైతుభరోసాపై స్వల్పకాలిక చర్చ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణ బుడుగు, బలహీన వర్గాల రాష్ట్రం. నూటికి 95 శాతం మంది చిన్న సన్నకారు రైతులే ఉన్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం తెలంగాణలో 91.33 శాతం మంది లబ్ధిదారులు 5 ఎకరాలు అంతకంటే తక్కువ ఉన్నవారే ఉన్నారు. 7.28 శాతం మంది 5 నుంచి 10 ఎకరాల మధ్య ఉన్నవారు ఉన్నారని, పదెకరాల పైన ఉన్నవారు కేవలం 1.39 శాతమని, 25 ఎకరాలున్నవారు 0.9 శాతం అని చెప్పారు. రూ.72 వేల కోట్ల రైతుబంధులో

మిగతా 2వ పేజీలో...

# కువైట్ ఓ మినీ ఇండియా

**ప్రవాస భారతీయుల సమావేశంలో ప్రధాని మోడీ**

**నీలగిరివార్త - స్టేట్‌బ్యూరో :** పశ్చిమాసియా దేశమైన కువైట్ లో ఇంత మంది భారతీయులను చూడటం చాలా ఆనందంగా ఉందని, ఇదో 'మినీ ఇండియా' లా కనిపిస్తోందని ప్రధాని మోదీ అన్నారు. రెండు రోజుల కువైట్ పర్యటనకు వెళ్లిన ప్రధాని.. అక్కడి ప్రవాస భారతీయులతో నిర్వహించిన 'హలా మోదీ' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మీ అందరికీ భారత్ నుంచి ఇక్కడికి రావడానికి 4 గంటల సమయం పడితే.. ఓ భారత ప్రధాని ఇక్కడికి రావడానికి 4 దశాబ్దాల సమయం పట్టిందన్నారు. ప్రతి ఏటా వందలాది మంది భారతీయులు ఇక్కడికి వస్తున్నారని, అలా కువైట్ సమాజానికి భారతీయతను పరిచయం చేశారని మోదీ అన్నారు. భారతదేశ ప్రతిభ, సాంకేతికత, సంప్రదాయాలను మేళవించి కువైట్ నేలను భారతీయ నైపుణ్య రంగులతో నింపారని ప్రశంసించారు. ఈ దేశ



వైద్యరంగానికి భారతీయ వైద్యులు, పారామెడికోలే ప్రధాన బలమన్నారు. 'కువైట్ భవిష్యత్ తరాలను తీర్చిదిద్దడంలో భారతీయ ఉపాధ్యాయుల పాత్ర కీలకంగా మారింది. ఈ దేశ నేతలతో ఎప్పుడు మాట్లాడినా భారతీయుల గురించి ప్రశంసిస్తూనే ఉంటారు. రెమిటెన్స్‌లను (విదేశీ కరెన్సీ) స్వీకరించడంలో భారత్

మిగతా 2వ పేజీలో...



## గిరిజన యువత తలుచుకుంటే మార్పు సాధ్యం

- సర్పంచ్‌లు తల ఎత్తుకుని తిరిగే పరిస్థితులు
- డోలీ రహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా పని
- రూ.105 కోట్లతో రోడ్లు నిర్మిస్తున్నాం
- రెండోరోజూ గిరిజన గ్రామాల్లో పవన్ పర్యటన

**నీలగిరివార్త - ఏపీ ప్రతినిధి :** ప్రభుత్వంలో పవన్ కల్యాణ్ భాగస్వామి అయ్యాడంటే.. ప్రతీ గిరిజన యువకుడు ప్రభుత్వంలో వున్నట్టే లెక్క అంటూ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. డోలీ రహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఇక్కడ ప్రజల ఆవేదన, బాధ తెలుసుకోవడం కోసమే అటవీ ప్రాంతంలో పర్యటించామన్నారు. రూ.105 కోట్లతో పంచాయతీ రాజ్ శాఖ ద్వారా రోడ్లు నిర్మిస్తున్నామని చెప్పారు. ఎన్నికల కోసమో, ఓట్ల కోసం మా ప్రభుత్వం పనిచేయదని.. ప్రజల కష్టాలు, కన్నీళ్లలో మేం వున్నామని కచ్చితంగా చెబుతున్నామన్నారు. 19 పనులు ప్రారంభించామని ఆయన తెలిపారు. అల్లూరి జిల్లా అనంతగిరి మండలం గుమ్మంతి

మిగతా 2వ పేజీలో...

# నువ్వు ఎంత మాట్లాడినా ప్రజలు నమ్మరు

- ఎన్ని గంటలు మాట్లాడినా తెలంగాణ ప్రజలు నిన్ను విశ్వసించరు
- సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు సెటైర్లు.
- ఎంత అభివృద్ధి జరిగిందో? ఎక్కడికి వెళ్లినా చెప్పడానికి ప్రజలు సిద్ధం.
- ఫార్మా సిటీకి విలువైన భూముల కేటాయింపు
- అసలు కేటాయింపే లేదు.అగ్గువకే కేటాయించామని అబద్ధాలు
- ఆరిపోయే దీపానికి వెలుగెక్కువ అన్నట్లుగా ఉంది



**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :** ఏడాది పాలనలో సీఎం రేవంత్ రెడ్డి గ్రాఫ్ పడిపోయిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేతహరీశ్‌రావు అన్నారు. అందుకే గొంతు పెంచుకుని బిగ్గరగా మాట్లాడి నేనున్నానే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. గొంతు పెంచినా అరిచినా గీపెట్టినా అల్లరి చేసినా రెండు గంటలు మాట్లాడినా తెలంగాణ ప్రజలు నిన్ను నమ్మరని స్పష్టం చేశారు.

**ఎంత అభివృద్ధి జరిగిందో చెప్పడానికి ప్రజలు సిద్ధం.**

ఒక్క స్కూల్ అయినా కట్టారా? అని ఇష్టమొచ్చినట్లు ఇవాళముఖ్యమంత్రి మాట్లాడారని హరీశ్‌రావు అన్నారు. ఏ నియోజక వర్గానికైనా పోదాం. కట్టిన గిరిజన గురుకులాలు చూపిస్తాం. మన ఊరి మన బడి పాఠశాలలు చూపిస్తాం. ఇవాళ రాష్ట్రంలో ఎంత అభివృద్ధి జరిగిందో? ఏ నియోజకవర్గానికి వెళ్లినా చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఫార్మా సిటీకి విలువైన భూముల కేటాయింపు ఫార్మా సిటీకి విలువైన భూములు సేకరించి అగ్గువకే మేం భూములు కేటాయించామని రేవంత్ రెడ్డి అంటున్నారని ప్రస్తావించారు. దీనిపై రేవంత్ రెడ్డికి సవాలు విసిరారు. ఫార్మా సిటీలో ఏ ఒక్క కంపెనీకి అయినా ఒక్క ఎకరమైనా కేటాయించామా? అని ప్రశ్నించారు. కేటాయిస్తే ఎవరికి కేటాయించామో చెప్పాలని నిలదీశారు.

**అసలు కేటాయింపే లేదు. అగ్గువకే కేటాయించామని అబద్ధాలు**

అసలు కేటాయించిందే లేదు. అగ్గువకే కేటాయించామని అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. అబద్ధాలు ఆడటానికి సిగ్గు ఉండాలని విమర్శించారు.



## నా వ్యక్తిత్వాన్ని దెబ్బతీసే ప్రయత్నం

- తనపై ఆరోపణలన్నీ సత్యదూరం
- థియేటర్ నాకు గుడి లాంటిది
- అక్కడ ప్రమాదం జరగడం బాధగా ఉంది
- ఆరోజు జరిగిన ఘటన తెల్లారి తెలిసింది
- బాధిత కుటుంబానికి అండగా ఉన్నాం
- మీడియా సమావేశంలో అల్లు అర్జున్

2లో



## పైకి చూస్తే ఫర్నీచర్ డెలివరీ వ్యాన్!

### సప్లై చేసేది ఏదో తెలిస్తే షాక్!

- ఐక్యా అంటే ఫర్నీచర్ అమ్మకాలకు బ్రాండ్‌అంబాసిడర్.
- రోజు రోజుకు కొత్త పుంతలు తొక్కుతున్న గంజాయి రవాణా
- తెలుగు రాష్ట్రాల్లోరెచ్చిపోతున్న గంజాయి ముఠా!
- ఐటీ ఉద్యోగులే టార్గెట్‌గా రెచ్చిపోతున్న కేటుగాళ్లు
- వెళ్లేటప్పుడు ఫర్నీచర్ లోడుతో.. వచ్చేటప్పుడు గంజాయి రవాణా!

2లో

## సీఎం వ్యాఖ్యలు కోర్టు ధిక్కరణే!



- ప్రజలను తప్పుదోవ పట్టించేలా సీఎం తీరు
- సంధ్య థియేటర్ సంఘటనపై రేవంత్ వ్యాఖ్యలు
- బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ విమర్శలు

2లో

# సీఎం వ్యాఖ్యలు కోర్టు ధిక్కరణే!

- ప్రజలను తప్పుదోవ పట్టించేలా సీఎం తీరు
- సంధ్య థియేటర్ సంఘటనపై రేవంత్ వ్యాఖ్యలు
- బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ విమర్శలు



**నీలగిరివార్త - హైదరాబాద్ :**
సంధ్య థియేటర్ సంఘటన విచారకరమని, అయితే, సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో మాట్లాడిన తీరు న్యాయవ్యవస్థను నిర్వీర్యం చేసేలా ఉందని బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్‌కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. రేవతి కుటుంబానికి న్యాయం జరగకుండా నిర్లక్ష్యం చేస్తూ, ఆమె మరణానికి సంబంధించి పక్షపాతంతో మాట్లాడిన తీరును తీవ్రంగా ఖండించారు. ఈ కేసు హైకోర్టులో విచారణలో ఉన్నప్పటికీ, పోలీసు, పరిపాలన వైఫల్యాలను కప్పి పుచ్చుతూ, ఈ దుర్ఘటనకు ప్రత్యక్షంగా బాధ్యుడిగా ముద్రవేస్తూ నటుడు అల్లు అర్జున్‌పై ముఖ్యమంత్రి చేసిన నిశ్చయాత్మక ఆరోపణలు అర్ధరహితమన్నారు. 'ఇది న్యాయ విచారణలను ప్రభావితం చేసే ప్రయత్నం కంటే తక్కువ కాదు-- న్యాయవ్యవస్థ స్వతంత్రతను, న్యాయ పాలనను బలహీనపరిచే ఉద్దేశపూర్వక చర్య' అని శ్రవణ్‌కుమార్ పేర్కొన్నారు. 'రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు అల్లు అర్జున్‌పై పెండింగ్‌లో ఉన్న కేసును పక్షపాతం చేయడమే కాకుండా పోలీసులు, పరిపాలన వైఫల్యాల నుండి దృష్టిని మళ్లించాయి. ఈ వ్యాఖ్యలు కోర్టు ధిక్కారానికి సమానం, ప్రత్యేకించి హైకోర్టు మంజూరు చేసిన మధ్యంతర ఉపశమనాన్ని పరిగణనలోకి తీసుకుంటుంది..' అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ప్రకటనలు రాజ్యాంగంలోని 121, 211 అధికరణల స్ఫూర్తిని ఉల్లంఘిస్తున్నాయని, న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న అంశాలపై శాసనసభలో చర్చలను నిషేధిస్తున్నాయని డాక్టర్ దాసోజు ఎత్తిచూపారు. ఇంకా, వారు తెలంగాణ శాసనసభ విధివిధానాల నియమాలు 65, 66 మరియు 82 నిబంధనలను ఉల్లంఘించారని అభిప్రాయపడ్డారు. అసెంబ్లీ వేదికపై ఇటువంటి వాక్చాతుర్యాన్ని అనుమతించడం చాలా భయంకరంగా ఉందని దాసోజు వ్యాఖ్యానించారు. న్యాయపరమైన చర్యలకు భంగం కలిగించే చర్చను స్పీకర్ ఎలా అనుమతించగలరని ప్రశ్నించారు. దుఃఖంలో ఉన్న కుటుంబానికి నిజమైన మద్దతు అవసరం, కానీ.. ఈ ఘటనను సీఎం రాజకీయం చేస్తూ, అల్లు అర్జున్‌పై దుమ్మెత్తి పోస్తున్నప్పుడు, ప్రభుత్వ వేదిక కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా పరిహారం ఎందుకు ప్రకటించలేదని? అని ప్రశ్నించారు. తగిన భద్రతా చర్యలు లేకుండా ప్రదర్శనకు అనుమతి ఇచ్చిన పోలీసు అధికారులకు ఎందుకు జవాబుదారీతనం లేదు? అని నిలదీశారు. న్యాయ వ్యవస్థ స్వతంత్రతను గౌరవించాలని, అణచివేతకు సంబంధించిన విషయాలపై బహిరంగ ప్రకటనలు చేయడం మానుకోవాలని డాక్టర్ దాసోజు ముఖ్యమంత్రిని కోరారు.

# నా వ్యక్తిత్వాన్ని దెబ్బతీసే ప్రయత్నం

- తనపై ఆరోపణలన్నీ సత్యదూరం
- థియేటర్ నాకు గుడి లాంటిది
- అక్కడ ప్రమాదం జరగడం బాధగా ఉంది
- ఆరోజు జరిగిన ఘటన తెల్లారి తెలిసింది
- బాధిత కుటుంబానికి అండగా ఉన్నాం
- మీడియా సమావేశంలో అల్లు అర్జున్



**హైదరాబాద్ - నీలగిరివార్త :**
థియేటర్ తనకు గుడిలాంటిదని, అక్కడ ప్రమాదం జరగడం నిజంగా బాధగా ఉందని సినీ నటుడు అల్లు అర్జున్ అన్నారు. పోలీసులు, అధికారులు అందరూ కష్టపడి పనిచేసినా, సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటన దురదృష్టకరమని విచారం వ్యక్తం చేశారు. అయితే ఈఘటనతో కుంగిపోయి, బాధిత కుటుంబానికి అండగా నిలిచినా.. తన వ్యక్తిత్వంపై దాడి జరిగిందని, అసత్య ప్రచారాలు సాగుతున్నాయని బాధను వ్యక్తం చేశారు. సిఎం అసెంబ్లీలో ప్రకటన చేసిన అనంతరం అల్లు అర్జున్ వివరణ ఇచ్చుకునే ప్రయత్నం చేశారు. బాధిత కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు తెలిపారు. అయితే తనపై చేసిన ఆరోపణలన్నీ నిరాధారమైనవని తెలిపారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనపై శనివారం సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీ వేదికగా మాట్లాడారు. అల్లు అర్జున్‌ను థియేటర్‌కు రావొద్దని పోలీసులు చెప్పినా వినకుండా వచ్చారన్నారు. బాధిత కుటుంబాన్ని కనీసం ఏ ఒక్క సినీ ప్రముఖుడూ పరామర్శించలేదని మండిపడ్డారు. సీఎం వ్యాఖ్యల నేపథ్యంలో అల్లు అర్జున్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. తన వ్యవహారశైలిపై వచ్చిన వార్తలను అల్లు అర్జున్ ఖండించారు. తన క్యారెక్టర్‌ను తక్కువ చేసే ప్రయత్నం జరుగుతోందన్నారు.'నాపై చేసినవన్నీ తప్పుడు ఆరోపణలే. నేను ఎలాంటి ర్యాలీ చేయలేదు. థియేటర్‌కు కొద్ది దూరంలో నా కారు ఆగిపోయింది.కారు ముందుకు కదల్లేదు. చేయి చూపిస్తూ ముందుకు కదలండని పోలీసులు అంటేనే నేను బయటకు వచ్చి, చేతులు ఊపాను. థియేటర్ లోపలికి వచ్చిన తర్వాత ఏ పోలీస్ లోపలికి వచ్చిన జరిగిన సంఘటన గురించి చెప్పలేదు. థియేటర్ యాజమాన్యం వచ్చి, జనాలు ఎక్కువగా ఉన్నారని చెబితే, బయటకు వచ్చేశాను. తొక్కిసలాటలో మహిళ చనిపోయిన విషయం మరుసటి రోజు వరకూ తెలియదన్నారు. మహిళ చనిపోయిన ఘటన తెలిసి కూడా ఎలా వెళ్లిపోతాను? నాకూ పిల్లలు ఉన్నారు కదా. మరుసటి రోజు విషయం తెలిసిన తర్వాత బన్నీ వాసుకు ఫోన్ చేసి, ఆస్పత్రికి వెళ్లమని చెప్పాను. నేను కూడా బయలుదేరదామని సిద్ధమయ్యా. కానీ, నాపై కేసు నమోదు చేశారని బన్నీ వాసు చెప్పాడు. నా లీగల్ టీమ్ కూడా వద్దని వారించింది. అందుకే నేను ఆస్పత్రికి వెళ్లలేదని అన్నారు. ఈ ఘటన విషయంలో బాధిత కుటుంబాన్ని ఆదుకోవడానికి పెద్ద అమౌంట్ ఫిక్స్‌డ్ చేయాలని అనుకున్నాం. అవసరమైతే ఫిజియో థెరపీ చేయించాలని అనుకున్నాం. తెలుగువారు గర్వపడేలా సినిమా చేశానని అనుకుంటుంటే, మనల్ని మనం కిందకు లాక్కుంటున్నాం' 'నేనెవరినీ నిందించడానికి ఈ ప్రెస్ మీట్ పెట్టలేదు. మా సినిమాకు ప్రభుత్వం అన్ని రకాలుగా సపోర్ట్ చేసింది. అందుకు ధన్యవాదాలు. కానీ, నాపై తప్పుడు సమాచారం ప్రచారం చేస్తున్నారు. నా వ్యక్తిత్వాన్ని హననం చేస్తున్నారు. 22 ఏళ్లుగా కష్టపడి సాధించిన నమ్మకం, గౌరవం ఒక రాత్రిలో పోగొట్టారు. అందుకు బాధగా ఉంది అని అల్లు అర్జున్ అన్నారు.

# మళ్లీ జీఎస్టీ బాదుడు..

మొదటిపేజీ తరువాయి..

జీఎస్టీ రేటును మునుపటి 18% నుండి 5% కు తగ్గించారు. ఆటోక్లేవ్డ్ ఏరేటెడ్ కాంక్రీట్ (ఏసిసి) బ్లాక్స్: 50% కంటే ఎక్కువ ఫ్లై యాష్ ఉన్న ఏసీసీ బ్లాకులపై ఇప్పుడు జీఎస్టీ ని 18% నుండి 12 శాతానికి తగ్గించారు. వివిధ వస్తువులపై పన్ను రేట్లను హేతుబద్ధీక రించాలని సిఫార్సు చేసింది. హానికరమైన పానీయాలు, పొగాకు ఉత్పత్తులపై పన్ను రేటును 28% నుంచి 35%కి పెంచాలని ప్రతిపాదిం చింది. అదేవిధంగా దుస్తులపై ప్రతిపాదిత కొత్త రేట్లు ఈ కింది విధంగా ఉండనున్నాయి. రూ. 1,500 వరకు ఉన్న దుస్తులపై 5% జీఎస్టీ, రూ.1,500 నుండి రూ.10,000 వరకు వస్త్రాలపై 18% జీఎస్టీ, రూ.10,000 కంటే ఎక్కువ విలువైన బట్టలపై 28% జీఎస్టీ, రూ.1,500 పైబడిన షూస్, రూ.25,000 పైబడిన వాచీలపై పన్ను రేటును 18% నుంచి 28%కి పెంచాలని సిఫార్సు చేసింది. నిత్యావసర వస్తువులపై పన్ను భారాన్ని తగ్గించాలని కూడా జిఓఎం సిఫార్సు చేసింది. ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ (20 లీటర్లు లేదా అంతకంటే ఎక్కువ)పై జీఎస్టీని 18% నుంచి 5%కి తగ్గించాలని ప్రతిపాదించారు. అదనంగా, రూ. 10,000 కంటే తక్కువ ఉన్న సైకిళ్లు, క్యాన్సర్ ఔషధాలపై జీఎస్టీ రేట్లను 12% నుండి 5%కి తగ్గించాలని సిఫార్సు చేసింది. విటమిన్లు, మినరల్స్ యాడ్ చేసిన బలవర్ధకమైన బియ్యం పై పన్ను రేటును 5 శాతానికి తగ్గించారు. తుది వినియోగంతో సంబంధం లేకుండా ఈ నిర్ణయం తీసుకున్నారు. స్విగ్గీ , జొమాటో వంటి ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్‌లపై పన్ను భారం తగ్గించారు, దీనివల్ల ప్రజలకు మరింత తక్కువ ధరలో ఆహార పదార్థాలు అందుబాటులోకి వస్తాయి. ఈ ప్లాట్‌ఫామ్‌లపై ప్రస్తుతం విధిస్తున్న 18 శాతం జీఎస్టీని (ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌తో కూడిన) 5 శాతానికి (ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ లేకుండా) తగ్గించేందుకు ఫిట్‌మెంట్ కమిటీ ప్రతిపాదించింది.

# రైతుబంధుపై అసత్య ప్రచారాలు

మొదటిపేజీ తరువాయి..

పెద్ద రైతులకు ఇచ్చింది 1.39 శాతం మాత్రమేనని వెల్లడించారు. 80 శాతం మంది లబ్ధిదారులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఉన్నారు. అందులో బీసీలు 54 శాతం, ఎస్సీలు 13 శాతం, ఎస్టీలు 13 శాతం ఉన్నారు. 70శాతం రైతుబంధు పైసలు ఎస్సీ, ఎస్టీ, బీసీ రైతుల ఖాతాల్లో పడ్డాయన్నారు. 4.5 లక్షల ఎకరాల ఆర్వోఎఫ్ఆర్ భూములను గిరిజనులకు ఇచ్చామని, ఆ భూముల్లో ఒక్క పంట మాత్రమే పండుతుందని, వారికిచ్చే పంటసాయంలో కోత పెట్టొద్దని సూచించారు. మట్టిని నమ్ముకున్న రైతుకు ఎంత చేసినా, ఎంతిచ్చినా తక్కువనన్నారు. కానీ అన్నదాత విషయంలో కోతలు పెడుదామనుకుంటున్నారని చెప్పారు. రైతుకు చేసే సాయాన్ని దానధర్మంగా చూసే ప్రయత్నం చేస్తున్నారు. రైతు భరోసాను భారంగా చూడొద్దన్నారు. బాధ్యతగా చూడాలన్నారు. రాష్ట్రంలో 47 శాతం మందికి వ్యవసాయం ప్రత్యక్షంగా ఉపాధి కల్పిస్తున్నదని, పరోక్షంగా కలుపుకుంటే 65 శాతం మంది వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలపై ఆధారపడి ఉన్నారు. పరిశ్రమలకేమో పెద్దపెద్ద ప్రోత్సాహకాలు ఇస్తున్నామని, రైతుల విషయానికి వచ్చేసరికి కటింగులు పెట్టేందుకు చూడటం మంచిదికాదన్నారు.

**24 గంటలు ఉచిత కరెంట్ ఇస్తే రాజీనామా చేస్తా**

శాసనసభలో రైతుభరోసాపై స్వల్ప కాలిక చర్చ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ మధ్య మాటల యుద్ధం చోటు చేసుకుంది. 24 గంటల విద్యుత్‌పై ఇద్దరి మధ్య తీవ్ర చర్చ జరిగింది. సభ వాయిదా వేసి అందరం నల్గొండ పోదాం.. ఈ రోజు ఒక్క లాగ్ బుక్కులో అయినా.. 24 గంటల కరెంట్ ఇస్తున్నట్లు చూపెడితే.. బీఆర్ఎస్ శాసనసభా పక్షం మొత్తం రాజీనామా చేస్తామని మంత్రి కోమటిరెడ్డికి కేటీఆర్ సవాల్ విసిరారు.

# పైకి చూస్తే ఫర్నీచర్ డెలివరీ వ్యాన్!

- సప్లై చేసేది ఏదో తెలిస్తే షాక్!
- ఐక్యా అంటే ఫర్నీచర్ అమ్మకాలకు బ్రాండ్‌అంబాసిడర్.
- రోజు రోజుకు కొత్త పుంతలు తొక్కుతున్న గంజాయి రవాణా
- తెలుగు రాష్ట్రాల్లోరెచ్చిపోతున్న గంజాయి ముఠా!
- ఐటీ ఉద్యోగులే టార్గెట్‌గా రెచ్చిపోతున్న కేటుగాళ్లు
- వెళ్లేటప్పుడు ఫర్నీచర్ లోడుతో.. వచ్చేటప్పుడు గంజాయి రవాణా!




**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
తెలుగు రాష్ట్రాల్లో గంజాయి ముఠా రెచ్చిపోతోంది. గంజాయి రవాణా కొత్త పుంతలు తొక్కుతోంది. ప్రధానంగా ఐటీ ఉద్యోగులే టార్గెట్‌గా రెచ్చిపో తున్నారు కేటుగాళ్లు. ఐక్యా పర్నీచర్ ఐటమ్‌లను డెలివరీ చేసే వ్యాన్లలో, తిరుగు ప్రయాణంలో గంజాయి అక్రమ రవాణకు పాల్పడుతోంది ఓ ముఠా. ఇందుకు సంబంధించి పక్కా సమా చారంతో మాటు వేసిన హైదరాబాద్ ఎక్సైజ్ పోలీసులు గంజాయి స్వాధీనం చేసుకుని ఇద్దరిని అరెస్ట్ చేశారు. ఐక్యా అంటే ఫర్నీచర్ అమ్మకాలకు బ్రాండ్‌అంబాసిడర్. ప్రపంచవ్యాప్తం గా ఐక్యా ఫర్నీచర్‌కు యమ డిమాండ్ ఉంది.దేశ విదేశాల్లో పెద్ద ఎత్తున స్టోర్స్ ఉన్నాయి. అయితే ఐక్యా ఫర్నీచర్ కొనుగోలు చేస్తే, వాళ్ళ సొంత వాహనాల్లో హోమ్ డెలివరీ చేస్తుంటారు. ఇదే అదునుగా ఓ ముఠా పెద్ద స్కెచ్ వేసింది. విషయం బయటకు పొక్కడంతో ఎక్సైజ్ పోలీసులు మాటు వేసి కాటు వేశారు.

**వెళ్లేటప్పుడు ఫర్నీచర్ లోడుతో వెళ్లి వచ్చేటప్పుడు గంజాయి రవాణా**

వెళ్లేటప్పుడు ఫర్నీచర్ లోడుతో వెళ్లి, డెలివరీ చేసి తిరిగి వచ్చేటప్పుడు ఖాళీగా ఎందుకు రావాలి అన్న ఆలోచన డ్రైవర్లకు తట్టింది. అది ఇది తెస్తే ఏం లాభం అనుకున్నారో? ఏమో? ఏకంగా గంజాయి తీసుకొస్తే ఐక్యా చుట్టూ ఉన్న ఐటీ కంపెనీ ఎంప్లాయిలకు సప్లై చేయొచ్చని భావించారు. డబ్బులు కూడా దండిగా వస్తాయి కదా అని ఆలోచన ఐక్య డ్రైవర్లకు తట్టింది. అనుకున్నదే తడువుగా ఫర్నీచర్ డెలివరీ వ్యాన్ లో ఐటీ ఎంప్లాయిలకు గంజాయి సప్లై చేస్తూ ఎక్సైజ్ పోలీసులకు పట్టుబడ్డారు. హైదరాబాద్ ఐక్యా కంపెనీలో కొనుగోలు చేసిన పర్నీచర్ ఐటమ్‌ను వ్యాన్లలో సరపరా చేసి వస్తూ, తిరుగు ప్రయాణంలో గంజాయి అక్రమ రవాణకు పాల్పడుతోంది ఓ ముఠా గచ్చిబౌలి ప్రాంతంలో పనిచేసే ఐటీ ఉద్యోగులతో ఉన్న సత్సంబంధాలు పెట్టుకొని వారికి గంజాయి సరపరా చేస్తున్నారు. అదనపు ఆదాయం సం పాదించడానికి ప్రయత్నాలు చేస్తూ ఎక్సైజ్ ఎస్‌జీఎఫ్ పోలీసులకు పట్టుబడి కటకటాలపాలయ్యారు. గచ్చిబౌలి ప్రాంతంలోని టెలికాంనగర్ జీహెచ్‌ఎంసీ పార్కు ప్రాంతంలో హెచ్‌డీఎఫ్ గంజాయి అమ్మకాలు జరుగుతున్నాయనే సమాచారం మేరకు హెచ్‌డీఎఫ్ సీఐ నాగరాజు సిబ్బంది కలిసితనిఖీలు నిర్వహించారు. ఐక్యా సరుకులు రవాణ చేసే వ్యాన్‌లో తని ఖీలు నిర్వహించారు. దీంతో 1.12 కేజీల గంజాయి పట్టుబడింది. ఐక్యా వాహనాల డ్రైవర్లు గచ్చిబౌలి ప్రాంతంలోని ఉన్న వ్యక్తులకు గంజాయి తీసుక వచ్చి ఇస్తున్నట్లు గుర్తించారు. గంజాయి ముఠా కేటుగాళ్లు పర్నీచర్ రవాణ చేసే వ్యాన్ డ్రైవర్లను వినియోగించుకున్నట్లు పోలీసులు తేల్చారు. గంజాయిని తీసుకువచ్చిన చితారి మహేష్, డి.సిద్దులను ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేశారు. వీరిది నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన వారుగా గుర్తించారు.గంజాయిని పట్టుకున్న ఎస్‌టీఎఫ్ ఎస్ఐ జ్యోతి బృందాన్ని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి అభినందించారు.

# రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

- అర్హులైన భూమి ఉన్న వారికే రైతుభరోసా
- సంక్రాంతి తరవాత రైతుభరోసా అమలు చేస్తాం
- గతంలోల ఆగా రాళ్లూ రప్పలకు, రోడ్లకు ఇవ్వలేం
- అసెంబ్లీలో వెల్లడించిన సీఎం రేవంత్ రెడ్డి



**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
రైతులకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పారు. గతంలో మాదిరిగా కాకుండా అర్హులైన రైతులందరికీ భరోసా కల్పిస్తామని ప్రకటించారు. రైతు భరోసా అమలు విషయంలో ఎవరికీ ఎలాంటి అనుమానాలు వద్దన్నారు. రైతు భరోసా అంశంపై అసెంబ్లీలో జరిగిన స్వల్పకాలిక చర్చలో ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎంతో ప్రేమ ఉందన్నారు. భూమి చుట్టూనే రైతు జీవితం, వారి కుటుంబాలు ఆధారపడి ఉన్నాయన్నారు. భూమినే నమ్ముకుని.. భూమినే అమ్మగా భావించి జీవనాధారం సాగిస్తున్నారన్నారు సీఎం రేవంత్ రెడ్డి. పెట్టుబడి సాయం కింద రైతును ఆదుకోవాలనే ఉద్దేశంతోనే రైతు భరోసా తెస్తున్నామన్నారు. గత ప్రభుత్వం.. బీఆర్ఎస్ పార్టీ హయాంలో... సాగులో లేని భూములు, రియల్ ఎస్టేట్ వెంచర్లు, రాళ్లు, రప్పలు, జాతీయ రహదారుల కింద పోయిన భూములు.. పరిశ్రమల్లోని భూములు ఇలాంటి వాటన్నింటికీ రైతు బంధు కింద.. అనర్హులకు కూడా డబ్బులు ఇచ్చారన్నారు. కేసీఆర్ హయాంలో 72 వేల కోట్లు రైతు బంధు కింద చెల్లిస్తే.. అందులో 22 వేల 606 కోట్ల రూపాయలు అనర్హులకే చెల్లించారన్నారు. ఈ 22 వేల 606 కోట్ల రూపాయలు బీఆర్ఎస్ పార్టీ నేతలు దోచుకున్నారన్నారు. ఇలాంటి తప్పిదాలు అన్నింటినీ సవరించి.. కొత్త విధానాలు రూపొందించి.. అర్హులకే రైతు బంధు సాయం అందించే విధంగా ప్రణాళిక రచిస్తున్నామన్నారు. సంక్రాంతి పండుగ తర్వాత.. 2025 జనవరి నెలలో కొత్త విధివిధానాలతో రైతు బంధు నిధులు విడుదల చేస్తామన్నారు. నిజమైన రైతులకు న్యాయం జరిగే విధంగా చూస్తామన్నారు. హైదరాబాద్ లో అసలు వ్యవసాయమే లేదని.. ఇలాంటి హైదరాబాద్ సిటీలోనూ రైతు బంధు కింద డబ్బులు దోచుకుని తిన్నారంటూ సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. రైతులను ఆదుకోవడమే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.రైతు భరోసాపై ఎలాంటి అనుమానాలు అవసరం లేదని స్పష్టం చేశారు.

# సినిమా వాళ్లకు వేరే చట్టం ఉంటుందా ?

- సంధ్య థియేటర్ సంఘటనపై సీఎం సీరియస్
- ఇక మీదట అలాంటి ఆటలు సాగవని హెచ్చరిక
- బెనిఫిట్ షోలపై ప్రభుత్వం నిషేధం

**హైదరాబాద్ :**
ఇదేం న్యాయం.. అదేం హీరోయిజం అంటూ సీఎం రేవంత్‌రెడ్డి సంధ్యా థియేటర్ సంఘటనపై మరోసారి విచారం వ్యక్తం చేశారు. అల్లు అర్జున్ తీరు వల్లే ఆ సంఘటన జరిగిందని ఉద్ఘాటించారు. శనివారం అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా సీఎం ఆనాటి సంఘటనపై ఆవేదన వ్యక్తం చేశారు. 'సంధ్య థియేటర్ లోపలికి వెళ్లేందుకు, బయటకు వచ్చేందుకు ఒకే దారి ఉండటంతో సెలెబ్రిటీ వస్తే ఇబ్బందులు తలెత్తుతాయని పోలీసులు అనుమతి ఇవ్వలేదు. అనుమతి ఇవ్వకపోయినా పుష్ప సినిమా హీరో థియేటర్‌కు వెళ్లారు. అతను కేవలం థియేటర్‌కు వెళ్లి సినిమా చూసి వెళ్ళిపోతే అభ్యంతరం ఉండేది కాదు. కానీ థియేటర్‌కు వెళ్ళేటప్పుడు రోడ్డుపై కారు రూఫ్‌టాప్ ఓపెన్ చేసి రోడ్‌షో చేసుకుంటూ వెళ్లారు. దీంతో పక్కన ఉన్న అన్ని థియేటర్ల నుంచి ఒక్కసారిగా పబ్లిక్ సంధ్య థియేటర్ వైపు రావడంతో తోపులాట జరిగింది. ఈ ఘటనలో తల్లి రేవతి చనిపోయింది. ఆమె కొడుకు కోమాలోకి వెళ్ళాడు. అంత తొక్కిసలాటలో కూడా ఆ తల్లి కొడుకు చేయి విడిచిపెట్టలేదు. బిడ్డపై తల్లి ప్రేమ అలాంటిది. కొడుకు చేయి పట్టుకుని ఆ తల్లి చనిపోయింది. హీరో థియేటర్ లోపల ఉండటం వల్ల లోపల కూడా తొక్కిసలాట జరిగింది. ఈ విషయాన్ని హీరోకు ఏసీపీ చెప్పినా శాంతి భద్రతలు చేయి దాటే ప్రమాదం ఉందని చెప్పినా హీరో వినలేదు. బయటకు వెళ్లడానికి హీరో ఒప్పుకోలేదని సిటీ కమిషనర్ చెప్పారు. దీంతో డీసీపీ వెళ్లి అక్కడ నుంచి కదలకపోతే అరెస్టు చేస్తామని హెచ్చరించి హీరోను కారు ఎక్కించారు. అయినా వెళ్ళేటప్పుడు కూడా కార్ రూఫ్‌టాప్ ఓపెన్ చేసి రోడ్ షో చేస్తూ వెళ్లారు. ఈ నేపథ్యంలో హీరోపై, యాజమాన్యంపై పోలీసులు కేసు పెట్టారు. బాధ్యత రహితంగా సమాధానాలు ఇవ్వడం వల్లే పోలీసులు వారి విధి నిర్వర్తించారు. ఈ ఘటనపై కొన్ని రాజకీయ పార్టీలు పైశాచికత్వం ప్రదర్శించాయి. తన కొడుకు ఆ హీరో అభిమాని అని, కొడుకు కోసం ఒక్కో టికెట్ రూ.3వేల చొప్పున రూ.12వేలు పెట్టి ఆ కుటుంబం సినిమా టికెట్లు కొన్నారు. థియేటర్‌లో ఒక తల్లి చనిపోతే ఆ కుటుంబాన్ని, ఆ పిల్లవాన్ని హీరో పరామర్శించలేదు. అలాంటి మానవత్వం లేని వాళ్ళను పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్తే పదేళ్లు మంత్రులుగా పని చేసిన వాళ్లు కూడా ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు. చావుకు కారణమైన వారిని పోలీస్ స్టేషన్‌కు పిలిస్తే... తప్పు పట్టి ప్రభుత్వాన్ని బద్నాం చేయాలని ఎంతో నీచమైన భాష వాడారు. సినీ పరిశ్రమను ప్రోత్సహించాలని భావించి మా ప్రభుత్వం ప్రత్యేక షోలకు అనుమతి ఇచ్చింది. ప్రాణాలు బలి తీసుకుంటే వాళ్లను ఏమీ అనొద్దు అంటే ఇదేం న్యాయం. సినీ, రాజకీయ ప్రముఖులకు ప్రత్యేక చట్టం ఏమైనా చేస్తారా? అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగానికి లోబడే మా ప్రభుత్వం నడుచు కుంటోంది. జైలుకు వెళ్లి వచ్చిన హీరో ఇంటికి క్యూ కట్టిన సినీ ప్రముఖుల్లో.. బాధిత కుటుంబాన్ని ఒక్కరైనా కలిసారా.. సినీ ఇండస్ట్రీలో ఉన్న ప్రముఖులు ఏం కోరుకుంటు న్నారో తెలియడం లేదు. తెరపై హీరో చేయ డం కాదు.. మానవత్వంతో హీరోయిజం నిరూపించుకోవాలి. వ్యాపారాలు చేసుకోండి.. కానీ ప్రాణాలతో చెలగాటమాడటానికి మేం ఒప్పుకోము. మేం అధికారంలో ఉన్నంత కాలం అలాంటి ఆటలు సాగవు...' అని సీఎం వ్యాఖ్యానించారు.

**బెనిఫిట్ షోలు బంద్!**

ఇక భవిష్యత్‌లో బెనిఫిట్ షోలకు అనుమతి నిరాకరిస్తున్నట్లు ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి సభలో ప్రకటిం చారు. సంధ్య థియేటర్ ఘటన నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. టికెట్ ధరలు పెంచుకునే అవకాశం కూడా లేదని స్పష్టం చేశారు.

# పాత పాటే!

మొదటిపేజీ తరువాయి..

నిప్పులు చెరిగారు. ఎందరో బలిదానాలతో ఇచ్చిన తెలంగాణను అప్పులకుప్పగా మార్చారని అన్నారు. ఇప్పటికీ అభివృద్ధిని అడ్డుకుంటూ కాళ్లల్లో కట్టెలు పెడుతున్నారని, వీరిని ఎలా ఆదర్శంగా తీసుకుని పాలించగలమని ప్రశ్నించారు. అప్పుల కారణంగా వడ్డీలకే సంపాదన సరిపోతోందని లెక్కలతో సహా వివరించారు. గత ఆర్థిక మంత్రి తప్పుడు లెక్కలతో ఆర్‌బిఐని కూడా మోసం చేశారని అన్నారు. అలాగే రైతుబంధు పేరుతో రాళ్లూ రప్పలు, ప్లాట్లు, రోడ్లకు నిధులు ఇచ్చారని అంటూ..ఇప్పుడూ అలాగే చేయాలనడం దుర్మార్గమని అన్నారు. రైతులను ఆదుకునేందుకు తాము కట్టుబడి ఉన్నామని అన్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ పై సీఎం రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. ఆరు గ్యారంటీలు అమలు చేయకపోవడానికి కారణం.. బీఆర్ఎస్సేనని మండిపడ్డారు. తెలంగాణ అప్పు 7 లక్షల 22 వేల కోట్లు.. వాళ్ళు తెచ్చిన అప్పుకు 11.5 వేలకోట్లు వడ్డీ అని అన్నారు. వడ్డీ తగ్గించండి అని అడుక్కుంటాం.. వేరే దేశాల్లో ఐతే ఉరి తీసేవాళ్ళని ఆరోపించారు. ఢిల్లీకి నేను వెళ్తుంది.. ఆర్థిక శాఖ న్యాయ నిపుణుల కాళ్ళు పట్టుకునే పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు. మరోవైపు.. హాస్టల్‌లకు మీరేం చేశారని బీఆర్ఎస్ ను సీఎం ప్రశ్నించారు. హాస్టల్ కట్టలేదు.. అమ్మాయిలకు టాయ్‌లెట్ కట్టలేదన్నారు. నాలుగు గంటల నుండి క్యూ కట్టాల్సిన పరిస్థితి.. పదేళ్ల పాలనలో బాత్‌రూం కూడా కట్టనందుకు క్షమాపణ చెప్పాలని ముఖ్యమంత్రి అన్నారు. అందుకే ఆయన సభకు రావడం లేదు.. వస్తే కడిగేద్దాం అని ఏడాది నుండి చూస్తున్నానని పరోక్షంగా కెసిఆర్ గురించి అన్నారు. మీరెంత.. మీ స్థాయి ఎంత.. నా నిబద్ధతను మీరా ప్రశ్నించేదని తీవ్ర స్థాయిలో సీఎం మండిపడ్డారు. పేపర్ దిద్దలేని మీరు.. టీఎస్పీఎస్సీ పరీక్ష పెట్టలేని మీరు.. నన్నా అడిగేదని దుయ్యబట్టారు. కేసీఆర్ దొంగ లెక్కలు చూపించలేదు.. ఆర్థికమంత్రిగా ఈటల రాజేందర్ కూడా దొంగ లెక్కలు చూపలేదు.. కానీ కేసీఆర్ తరవాత వచ్చిన హరీష్ దొంగ లెక్కలు రాశాడని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ పెద్దమనిషి పని ఎట్లా ఉందంటే.. ప్రశ్నపత్రం నువ్వే రెడీ చేసి.. నువ్వే సమాధానం చెప్పి.. నువ్వే ఎక్కువ మార్కులు వేసుకుని ఇదే నా ఘనత అంటున్నాడని విమర్శించారు. అప్పులు ఎక్కడ ఉన్నాయో.. తప్పులు ఎక్కడ ఉన్నాయో చూడనివ్వండని అన్నారు. తమ చేతులు విరగొట్టాలని చూస్తున్నారని, పాలన చేయకుండా, అభివృద్ధి సాగకుండా చేయాలని చూస్తున్నారని బీఆర్ఎస్ పై సీఎం తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇక లగచర్ల కేసుపై పరోక్షంగా మాట్లాడుతూ...పరిశ్రమలు రాకుండా అడ్డుపడుతూ అభివృద్ధికి మోకాలడ్డుతున్నారని మండిపడ్డారు. కొడంగల్ ప్రజలకు తాను ఎంత చేసినా తక్కువేనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తమ ప్రజలు ఇచ్చిన దీవనతో సీఎం అయ్యానని తెలిపారు. కోట్ల రూపాయలతో లావాదేవీ పెట్టుకుని ఫార్మా పెట్టొచ్చు.. ఏమీ లేని తన ప్రాంతానికి మెడికల్ కాలేజీ పెడితే తప్పా అని అన్నారు. కాలేజీలు తీసుకున్నా తప్పే అంటారు.. కొడంగల్ 3 లక్షల ఎకరాల్లో 1300 ఎకరాలు తీసుకుని పరిశ్రమలు పెడదాం అనుకున్నా, తప్పేనని అంటున్నారు. కొడంగల్ ప్రజలకు తన చర్మం ఒలిచి చెప్పులు కుట్టించినా తక్కువేనని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కానీ కోట్లు ఖర్చు చేసి అధికారుల మీద దాడి చేయించారని మండిపడ్డారు. కొడంగల్ లో పరిశ్రమలు పెట్టొద్దా.. ఉద్యోగాలు ఇవ్వొద్దా.. మా పిల్లలు డాక్టర్లు కావద్దా అని అన్నారు. అడ్డం వస్తే తొక్కుకుంటూ పోతా అని అందుకే చెప్పానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.స్కిల్ వర్సిటీ కోసం అదానీ రూ.100 కోట్లు ఇచ్చారు. దీనిపై ప్రతిపక్షం చేసిన నానాయాగీ వల్ల ఆ మొత్తాన్ని అదానీకి తిరిగి ఇచ్చాం. రూ.100 కోట్లు తిరిగి ఇవ్వడం వల్ల రాష్ట్రానికి నష్టం. రెండు సార్లు సీఎం అయ్యి.. వందేళ్ల విధ్వంసం చేసి.. వెయ్యేళ్లకు సరిపడా మీరు సంపాదించుకున్నారు' అని సీఎం ఆరోపించారు. తొమ్మిదిన్నర ఏళ్ల భారాస పాలనలో రూ.7 లక్షల కోట్ల అప్పు చేశారని.. పదేళ్లు కష్టపడి కేసీఆర్ 'కూలేశ్వరం' కట్టారని సీఎం ఎద్దేవా చేశారు.

# కువైట్ ఓ మినీ ఇండియా

మొదటిపేజీ తరువాయి..

ప్రపంచంలోనే అగ్రగామిగా ఉంది. మీరంతా కష్టపడి పని చేయడం వల్లే ఈ ఘనత సాధ్యమైంది. భారత్, కువైట్ దేశాలు అరేబియా సముద్రానికి ఇరువైపులా ఉన్నాయి. ఈ రెండు దేశాలను కేవలం దౌత్యసంబంధాలే కలపడం లేదు. హృదయ సంబంధాలు కూడా దగ్గర చేస్తున్నాయి. ఇప్పుడే కాదు.. గతంలోనూ రెండు దేశాల మధ్య సంబంధాలు బాగుండేవి. కువైట్‌కు అవసరమైన మానవ వనరులు, నైపుణ్యత, సాంకేతికతను అందించడంలో భారత్ ముందంజలో ఉంది. రాబోయే కాలంలో ఈ రెండు దేశాలు కేవలం వాణిజ్యపరంగానే కాకుండా పరస్పర శ్రేయస్సు కోరుకునే భాగస్వాములు కూడా అవుతాయి. భారతదేశంలోని స్టార్టప్‌లు, సాంకేతిక కువైట్ అవసరాలకు అత్యాధునిక పరిష్కారాలను చూపించగలవు' అని మోదీ అన్నారు. కొవిడ్ -19 మహమ్మారి సమయంలో భారత్‌కు లిక్విడ్ ఆక్సిజన్‌ను సరఫరా చేసిన కువైట్ ప్రభుత్వానికి ఈ సందర్భంగా మోదీ కృతజ్ఞతలు తెలిపారు.

# బంగాళాఖాతంలో వాయుగుండం

మొదటిపేజీ తరువాయి..

అన్నదాతలకు చేరేలా చూడాలని సూచించారు. అన్ని స్థాయిల్లో అధికారులు పూర్తి అప్రమత్తంగా ఉండి పని చేయాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. ఇదిలా వుంటే పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో వాయుగుండం కొనసాగుతోంది. గడిచిన 6 గంటలుగా గంటకు 12 కిలోమీటర్ల వేగంతో వాయుగుండం కదులుతోంది. ప్రస్తుతం విశాఖకు ఆగ్నేయంగా 430 కిలోమీటర్లు దూరంలో కేంద్రకృతమై ఉంది. చెన్నైకు ఈశాన్యంగా 480 కిలోమీటర్లు, గోపాల్‌పూర్‌కు దక్షిణంగా 590 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమైందని వాతావరణ శాఖ తెలిపింది. రాగల 12 గంటలపాటు ఇది తూర్పు ఈశాన్యం దిశగా కదులుతూ వాయుగుండంగా కొనసాగే అవకాశం ఉంది. ఆ తదుపరి క్రమంగా సముద్రంలోనే బలహీన పడే సూచనలు ఉన్నట్లు పేర్కొంది. దీని ప్రభావంతో రాగల 24 గంటల్లో ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తాంధ్ర రాయలసీమ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరుగా వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయని పేర్కొంది.

# గిరిజన యువత తలుచుకుంటే మార్పు సాధ్యం

మొదటిపేజీ తరువాయి..

పర్యటనలో గిరిజనుల సమస్యను పవన్ కల్యాణ్ అడిగి తెలుసుకున్నారు. 'డోలీ మోతల విముక్త ఏపీ'లో భాగంగా మారుమూల గిరిజన గ్రామాలకు రహదారి నిర్మాణం కోసం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ భూమి పూజ చేశారు. గిరిజన యువత తలుచుకుంటేనే మార్పు సాధ్యమని.. ప్రభుత్వం మారింది, పంచాయతీ సర్పంచ్‌లు తల ఎత్తుకుని తిరిగే పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన లక్ష్యంగా ప్రణాళిక బద్ధంగా పనిచేస్తున్నామన్నారు. 100 మంది జనాభా ఉన్న గ్రామాలకు రోడ్ల నిర్మాణం ప్రధాని నరేంద్ర మోడీ మహా సంకల్పమని వెల్లడించారు. ఏటా రూ. 350కోట్లు రహదారులు, ఇతర అవసరాల కోసం కేటాయిస్తా మని చెప్పారు. ప్రజల నమ్మకం గెలుచుకోవడానికి ఇక్కడకు వచ్చాను.. ఐదేళ్ల పనితీరు గమనించి ప్రోగ్రెస్ రిపోర్ట్ ఇవ్వాలన్నారు. తాను, ముఖ్యమంత్రి మనసు పెట్టకపోతే ఇవాళ ఏజెన్సీలో రోడ్లు లేవన్నారు.÷నాన్స్ ఎలా హ్యాండిల్ చెయ్యాలో తెలియదు.. ప్రజల ఇబ్బంది లను తెలుసుకోవడం వాటిని పరిష్కరించడం మాత్రం తెలుసన్నారు. జనవరిలో రూ.250కోట్లు రహదారుల నిర్మాణం కోసం కేంద్రం నిధులు ఇవ్వనుందని తెలిపారు. తిట్లు తిన్నాం. కుటుంబ సభ్యులను టార్గెట్ చేసినా భరించి నిలబడ్డాం.. దాని ఫలితం ఇవాళ ప్రజలకు సర్వీస్ చేసే అవకాశం లభించిందన్నారు. గంజాయిని ఒక సామాజిక సమస్యగా చూడాలని పవన్ అన్నారు. గంజాయి గిరిజన ఆచార వ్యవహారాలు దాటి కమర్షియల్ అయిందన్నారు. యువత, పిల్లలు చెడిపోవడానికి గంజాయి కారణమంటూ వ్యాఖ్యానించారు. మత్తులో ఇటీవల కడపలో టీచర్‌పై దాడి చేసి కొందరు విద్యార్థులు దారుణంగా ప్రవర్తించారన్నారు. ప్రత్యామ్నాయ మార్గాలు కల్పిస్తామన్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. గంజాయి సాగు వదిలేయమని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.గంజాయి గ్రామాలను దాటి ఎక్స్‌పోర్ట్ వరకు వెళ్లడంతో ఏపీ గంజాయి కేపిటల్‌గా మారిందని మండిపడ్డారు. గంజాయిని మీరు వదిలే వరకు మిమ్మల్ని వదలనన్నారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్. తనకు గిరిజన ఆచార వ్యవహారాలు చాలా ఇష్టమని పేర్కొన్నారు. మీ ఇంట్లో ఒక వ్యక్తి ప్రభుత్వంలో ఉన్నాడనీ గుర్తు పెట్టుకోవాలన్న ఆయన.. మంచి పని చేసే వాడికి ఆపద ఉండదని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUB-LICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/11957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక  మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

ఆదివారం
22-12-2024




## ద్రావ జీవామృతం ఉండగా డి. ఏ.పి. దండగా

**దోర్నాల యూనిట్ ఇంచార్జి కార్రా.రాములు**



పెద్ద దోర్నాల నీలగిరి వార్త డిసెంబర్ 21.
ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, దోర్నాల మేజర్ పంచాయతీ దోర్నాల యూనిట్ అయిన ముక్కల గ్రామం ఎన్. పి.ఎం. షాపు నందు 300 లీటర్ల ద్రావ జవామృతం తయారు చేయడం శనివారం జరిగింది. దోర్నాల యూనిట్ ఇన్చార్జి కర్రా. రాములు మాట్లాడుతూ జీవామృతం వలన ఉపయోగాల గురించి రైతులకు వివరించారు.పొలములోని సారవంతమైన పోషకాలు చెట్లకు అందుతాయని, చెట్లు ఏ పు గా,పెరుగుఉందన్నారు. దృఢముగా ఉంటాయని అన్నారు. కాయ నాణ్యత బాగుంటుందని తెలిపారు. పంట దశను బట్టి పంట పైన పిచికారి చేయవచ్చు, లేక నీటి ద్వారా బారించవచ్చును అన్నారు.ఈ కార్యక్రమంలో కర్రా. రాములు యూనిట్ ఇన్చార్జి, వెన్న. సుబ్బారెడ్డి ఎల్. సి. ఆర్.పి.ఎస్., బట్టు.భాస్కర్ రెడ్డి,కాటిపల్లి.రత్తమ్మ,రైతులు,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు





పెద్ద దోర్నాల నీలగిరి వార్త డిసెంబర్ 21.
ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి. చంద్రశేఖర్ ఆదేశాల మేరకు, దోర్నాల్లోమాజీ ముఖ్యమంత్రి, వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు గంట వెంకట రమణారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలనుఘనంగా శనివారం జరుపుకున్నారు. అనంతరముదోర్నాలోని నటరా సెంటర్లో ఉన్నవైయస్సార్ విగ్రహానికి పాలాభిషేకం చేసి,భారీగా పూలమాలతో వేసి ఘనంగా నివాళులర్పించారు. జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా భారీ కేకును కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు. ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ పంపిన చీరలను నిరుపేద మహిళలకు వైయస్సార్సీపి నాయకులు పంపిణీ చేశారు. మరియు స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు, పండ్లు, బ్రెడ్లు, పంపించేశారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు గంట. వెంకటరమణారెడ్డి,సొసైటీబ్యాంక్ అధ్యక్షుడు వెన్న. కాశిరెడ్డి, ముస్లిం మైనార్టీ రాష్ట్ర నాయకులుఎస్.కె.మజీద్, పెద్ద దోర్నాల మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్, డి. రసూల్, ఎక్కంటి.మల్లారెడ్డి, ఎక్కంటి.లింగారెడ్డి, అల్లు. రాంభూపాల్ రెడ్డి, ఒంటేరు. రమణ, ఎం. వెంకటేశ్వర్లు, పంచాయతీ వార్డు మెంబర్ పటాన్. వా హబూబ్ ఖాన్, డి. కృష్ణారెడ్డి, వి.వెంకటేశ్వర్లు, వైయస్ఆర్సీపీనాయకులు,కార్యకర్తలు,అభిమానులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రమైన పెద్ద దోర్నాల్లో నటరాజ్ సెంటర్లో వాహనాలు తనిఖీ చేసిన ఎస్సై



పెద్ద దోర్నాల నీలగిరి వార్తడిసెంబర్ 21.
ప్రకాశం జిల్లా,పెద్దదోర్నాల మండలం, దోర్నాలోని నటరాజ్ సెంటర్ లో పెద్ద దోర్నాల ఎస్సై. వి. మహేష్. ద్విచక్ర వాహనాలనుశనివారం తనిఖీ చేశారు. ఎస్.ఐ.వి. మహేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు లైసెన్స్ కలిగి ఉండాలని, అదేవిధంగా హెల్మెట్ ధరించాలని వాహన శోధకులకు సూచించారు. ఆధారిత ధ్రువపత్రాలు లేని వాహనాలకు అపరాధ రుసుం విధించామన్నారు. ట్రాఫిక్ నియమ నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలని అన్నారు. హెల్మెట్ లేకుండా



ప్రయాణిస్తే రోడ్డు ప్రమాదాలు సంభవించినట్లయితే, ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉన్నందున,ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెంట్ ధరించాలి అన్నారు. మైనర్ బాలురకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వరాదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్. ఐ. వి. మహేష్, పెద్ద దోర్నాల పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ బీసీ మంత్రివర్యులను ఘనంగా సన్మానించిన, బీసీ ఓబీసీ ఉద్యోగులు

పెద్ద దోర్నాల నీలగిరి వార్త డిసెంబర్ 21.

ఆంధ్రప్రదేశ్ బీసీ ఓబీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో విజయవాడ క్లబ్ నందు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ మంతులందరికి ఘన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలోఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య శాఖ మాత్యులు, వై. సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ బీసీ లందరూ ఐక్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చని అన్నారు. మహాత్మ జ్యోతి బా కలలగన్న సమాజాన్ని నిర్మించవచ్చని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తన రాజ్యాంగం ద్వారా ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించే లాగా రాజ్యాంగాన్ని ఏర్పాటు చేశారనిఅన్నారు. తద్వారా బీసీలకు వారి హక్కులు పొందడానికి వీలు కల్పించడానికి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కొనియాడారు. అమరావతిలోనే మహాత్మా జ్యోతిబా మరియు అమ్మ సావిత్రి భాయ్ పూలే స్మారక వనాన్ని ఏర్పాటు చేసే విధంగా ప్రయత్నాలు చేస్తామని, మరియు మహాత్మా జ్యోతిబాపూలే జయంతి ఏప్రిల్ 11 వ తేదీన సెలవు దినముగా ప్రకటించడానికి ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు అన్నారు. అని దేవలూటి. శంకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ మాత్యులు ఎస్.సవిత మాట్లాడుతూ రాజ్యాధికారాన్ని అందించిన వ్యక్తి డాక్టర్. నందమూరి తారక రామారావు, నేటి ముఖ్యమంత్రి నారా. చంద్రబాబు నాయుడు ద్వారా తామంతా మంత్రులుగా ఏర్పాటు చేయడం అని టిడిపి పార్టీకి మరియు ముఖ్యమంత్రి గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. టిడిపి పార్టీ తిరిగిఅధికారంలోకి రావడానికి బీసీ ఓట్ల కీలకమైనవని, తమ ఓట్లు టిడిపి పార్టీకి వేయడం ద్వారా పార్టీ అధికారంలోకి వచ్చిందని, బీసీలంతా టిడిపి పార్టీ ఎన్నెనుక ఉన్నారని అన్నారు. బీసీ సమాజానికి



కృతజ్ఞతలు తెలియజేశారు. ఐక్యతను బీసీలందరూ కనబరుస్తూ రాబోయే కాలంలో మరింతగా అభివృద్ధి చెందడాన్ని కోరుకుంటున్నారు. అని అన్నారు. ప్రతి ఉద్యోగి బీసీ విద్యార్థులు దత్తత తీసుకొని వారి నీ మరింతగా అభివృద్ధి చెందేలాగా మంచి భవిష్యత్తు కలిగి ఉండేలాగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వి.సుభాష్ కార్మిక శాఖ మాత్యులు మాట్లాడుతూ బీసీ అని చెప్పుకోవడానికి భయపడే స్థాయి నుంచి బీసీ అని గౌరవముగా చెప్పుకునే స్థాయికి నిలబెట్టుకున్నటువంటి బీసీ సమాజానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కే.శ్రీనివాస్ ఎంఎస్ ఎం ఈ. ఎస్సీ ఆర్ పి. ఎన్నారై ఎంఫోర్మెంట్ రిలేషన్స్ మంత్రివర్యులు కే శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీ ఎంప్లాయిస్ సమస్యలు వారిచ్చిన మెమొరండంలోని విషయాలను మంత్రి గారి దృష్టికి తీసుకు వెళ్తానని హామీ ఇచ్చారు. ఏపీ బీసీ ఓబీసీ ఎంప్లాయిస్ హెల్పర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ పి ఆర్ కుమార్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబాపూలే స్మారక వనాన్ని నిర్మించాలని, మరియు బిసి భవనాలు ప్రతి జిల్లాలో ఏర్పాటు చేయాలని, అదేవిధంగా బీసీ ఎంప్లాయిస్ కి ప్రతి



జిల్లాలో ఆఫీసు ఏర్పాటు చేసుకోవడానికి స్థలాన్ని కేటాయించాలని మంత్రివర్యులు కోరారు. బీసీ ఎంప్లాయిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జి.వీరబ్రహ్మం, బీసీ ఎంప్లాయిస్ రాష్ట్ర కన్వీనర్ పామర్తి యేసు రాజు, బిసి ఎంప్లాయిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూషన్ రావు, దేవలూటి. శంకర్,లు మాట్లాడుతూ బీసీ లందరూ ఐక్యంగా ఉండి ముందుకు సాగాలని, ఇటు వంటి స్ఫూర్తిని కలిగి ఉండాలని, బీసీలు ఐక్యంగా ఉండి రాజ్యాధికారం వైపు ప్రయాణం చేయాలని, ఐక్యంగా ఉంటూ రాజ్యాధికారానీ, సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలోబీసీ ఎంప్లాయిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిపి భూసాన్ రావు పి శ్రీధర్, డీసీఎంప్లాయిస్ రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు మీకే దారేశ్వర రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శిలు ఏం రంగనాయకులు, దేవలూటి. శంకర్,కృష్ణమూర్తి,తొరటి శ్రీనివాసరావు, కోటేశ్వర రావు,ప్రసాదు, మొదలగు రాష్ట్ర నాయకులు రాష్ట్ర సభ్యులు వీరితో పాటు వివిధ జిల్లాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలు, అనేకమంది బీసీ ఎంప్లాయిస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. దేవలూటి. శంకర్ శనివారం ప్రకటనలో తెలిపారు.

## జనసంద్రం మధ్య జననేత జగనన్న పుట్టినరోజు వేడుకలు



**వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక ఆధ్వర్యంలో**

ఎమ్మిగనూరు నీలగిరి వార్త (21 డిసెంబర్)
ఎమ్మిగనూరు పట్టణంలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని పలు సేవ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని బుట్టా శివ నీలకంఠ, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి, అనుబంధ విభాగాల రాష్ట్ర వీర శైవ లింగాయత్ అధ్యక్షులు రుద్ర గౌడ్ , మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు పండుగల కనిపిస్తుందని, జగన్మోహన్ రెడ్డి ఎల్లవేళలా బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందాలని ఎన్నో పథకాలు అమలు చేసిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డికే



దక్కుతుంది అని అన్నారు. పుట్టినరోజు సందర్భంగా. వైయస్ విగ్రహానికి పూలమాల వేసి భారీ జనసంద్రం మధ్య కేక్ కట్ చేశారు.బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్స్ పంపిణీ చేసి బుట్ట ఫౌండేషన్

## అధిక ఫీజులు వసూలు చేస్తున్న కాలేజ్ పై చర్యలు తీసుకోవాలి

ఎమ్మిగనూరు నీలిగిరి వార్త (21 డిసెంబర్)

విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో డిప్యూటీ తహసిల్దార్ గారికి అక్రమాలకు పాల్పడుతున్న సెయింట్ జన్స్ ఇంజనీరింగ్ కాలేజ్ పై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు వినుత పత్రాన్ని అందజేయడం జరిగింది . ఈ సందర్భంగా విద్యార్థి సంఘ నాయకులు వీరేష్ యాదవ్, శేఖర్, అఫ్రిది,రఘు,కృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రుల నుండి గవర్నమెంట్ ఇచ్చిన ఫీజుల కన్నా అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేయడం జరుగుతుందని అదేవిధంగా గవర్నమెంట్ ఆర్ టి సి బస్సులను నడపనివ్వకుండా వారి ప్రైవేటు బస్సులను నడుపుతూ అధిక మొత్తంలో బస్ చార్జీ వసూలు చేస్తు అదే కాకుండా పరిమితికి మించి విద్యార్థులను బస్సు లో ఒక బియ్యం బస్తాలు కుక్కినట్లు విద్యార్థులను బస్సుల్లో ఎక్కించి ప్రమా దాలకు గురి కావడం జరుగుతుంది అన్ని వారు అన్నారు మరియు విధానంలో కొన్ని రోజుల క్రితం అదే కాలేజీకి చెందినటువంటి కొంతమంది విద్యార్థులు ఒక



మనిషిని అతి కిరాతకంగా నరికి పొడవడం జరిగింది అని ఈ కళాశాలలో డ్రగ్స్ మాఫియా జరుగుతుందని విద్యార్థులు చెప్పడం జరిగింది అని ఇవే ఇలా చెప్పుకుంటూ పోతే చాలా సమస్యలున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఇకనైనా అధికారులు స్పందించి ఆ కళాశాలపై విద్యార్థుల భవిష్యత్తు కాపాడాలని వారు డిమాండ్ చేశారు లేనిపక్షంలో ఈ సమస్య పైన మరిన్ని ఉద్యమాలకు దారితీస్తామనివారు హెచ్చరించారు.

## గణిత శాస్త్రవేత్త ఘనంగా శ్రీనివాస రామానుజన్ 137 వ జయంతి

పెద్ద దోర్నాల నీలగిరి వార్త డిసెంబర్ 21.

మండల కేంద్రమైన పెద్ద దోర్నాల్లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ 137 వ జయంతిని, దినోత్సవ కార్యక్రమమును ఘనంగా శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్,డాక్టర్, ఎన్. సావిత్రి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్,ఎన్.సావిత్రి మాట్లాడుతూ గణిత శాస్త్రంలో శ్రీనివాస రామానుజన్ చేసిన ఆవిష్కరణలు, ఎంతో గొప్పవని అన్నారు. రామానుజన్ థియరీస్ మ్యాథమెటికల్ ఫంక్షన్స్, డైవరైట్ సర్వీస్ మొదలగు వాటిపై చేసిన పరిశోధన లను వివరించారు. అదేవిధంగా శ్రీనివాస్ రామానుజన్ జీవిత చరిత్రను విద్యార్థులకు వివరించారు. గణితశాస్త్ర ప్రాముఖ్యతను విద్యార్థినీ, విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్, ఎస్. శ్రీనివా



సాచార్యులు, ఎన్. జయసింహ,డాక్టర్,జోన్ ఫిలిప్, మరియు ఇతర అధ్యాపకులు, విద్యార్థిని. విద్యార్థులు పాల్గొన్నారు.

## వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ



నందవరం నీలగిరి వార్త (21 డిసెంబర్)
నందవరం మండలంలో ఈ రోజు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఎంతో ఉత్సాహభరితంగా నిర్వహించబడ్డాయి.ఈకార్యక్రమం ఎమ్మిగనూరు నియోజకవర్గ వైయస్ఆర్ సిపి ఇంచార్జ్ బుట్టా రేణుక మాజీ ఎమ్మెల్యే శ్రీ కే చెన్నకేశవరెడ్డి ఆదేశాల మేరకు, నందవరం మండల కన్వీనర్ శ్రీ జే. శివ రెడ్డి గౌడ్ ఆధ్వర్యంలో ముగతి గ్రామంలో నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ లక్ష్మీకాంత్ రెడ్డి, వైసీపీ బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు శ్రీ వీరుపాక్షి రెడ్డి గార్లు పాల్గొన్నారు. జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేయడం మాత్రమే కాకుండా, మాజీ ముఖ్యమంత్రి గారి ప్రజా సంక్షేమ పాలనపై ప్రసంగాలు నిర్వహించబడ్డాయి.

సంక్షేమ పథకాలు
రైతు భరోసా, విద్యా దీవెన, అమ్మ ఒడి, ఆరోగ్యశ్రీ, మరియు జలయజ్ఞం వంటి పథకాల ద్వారా ప్రజల జీవితాలు మార్పు చెందాయని వెల్లడించారు. మహిళా సాధికారత:
మహిళలకు ఆర్థిక మరియు సామాజిక భద్రత అందించడంలో వైసీపీ ప్రభుత్వం ముందుంది. దిశ యాప్ వంటి కార్యక్రమాలు ద్వారా మహిళల భద్రతను పెంచాయని చెప్పారు రైతు సంక్షేమం
రైతుల సంక్షేమం కోసం వైసీపీ ప్రభుత్వం ప్రతి పద్ధతి ద్వారా వారిని రక్షించడంలో ముందంజలో ఉందని, మార్కెట్ స్థిరీకరణలో వైసీపీ ప్రభుత్వం ప్రధానపాత్రపోషించిందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఎంపిపి, జెట్పిటీసీలు, సర్పంచులు, ఎంపిటీసీలు, సచివాలయ కన్వీనర్లు,గృహ సరదులు, వివిధ గ్రామల నాయకులు, కార్యకర్తలు, మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నాయకులు తమ ప్రసంగాలలో మాజి ముఖ్యమంత్రి గారి పట్ల గౌరవాన్ని మరియు పార్టీ పట్ల విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.కార్యక్రమం విజయవంతంగా జరిపినందుకు మండల నేతలు మరియు కార్యకర్తలు ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

పెద్ద దోర్నాల నీలగిరి వార్త డిసెంబర్ 21.
ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, మండల కేంద్రమైన పెద్ద దోర్నాల్లోని నటరాజ్ సెంటర్లో ఉన్న మాజీ ముఖ్య మంత్రి వై.యస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పాలాభిషేకం చేసి, శనివారము పూల మాలతో ఘనంగా సేఫ్టీ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు, షేక్షావలి ఆధ్వర్యంలో నివాళులర్పించారు. మాజీ ముఖ్యమంత్రి వై.యస్. జగ న్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా



వై.యస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ముందు మోటార్ సైకిల్ పై కేకును కట్ చేసి అందరికీ పంపిణీ చేసి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో సేఫ్టీ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు, షేక్షావలి, సేఫ్టీ డ్రైవర్ యూనియన్ సభ్యులు, ప్రజలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత పొగాకు ఉత్పత్తులు పట్టివేత



భీమదేవరపల్లి మండలం నీలగిరి వార్త న్యూస్ : హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల పరిధిలో నిషేధిత పొగాకు ఉత్పత్తులు సరఫరా చేస్తున్న హుస్నాబాద్‌కి చెందిన అర్వపల్లి సతీష్, భీమదేవరపల్లి మండలం లోని కొత్తకొండ, గట్లనార్సింగాపూర్,ముల్కనూర్ గ్రామాలలో గల కిరాణా షాపులో పొగాకు ఉత్పత్తులనుశనివారం రోజునసరఫరా చేస్తున్న హుస్నాబాద్ కు చెందిన సతీష్ ను ముల్కనూర్ పోలీసులు అదుపులో తీసుకొని అతని వద్ద నుండి 35 వేల రూపాయల విలువ గల పొగాకు ఉత్పత్తులను స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడమైనదిన మరియు భీమదేవరపల్లి మండల కిరాణా యజమానులకు పోలీస్ సూచనలు ఏమనగా ప్రభుత్వ నిషేధించబడిన పొగాకు ఉత్పత్తులను అమ్మినా లేదా సరఫరా చేయటం వలన చట్ట రీత్యా నేరం అని మరియు దుకాణదారులుఅమ్మిన లేదా సరఫరా చేసిన వారిపై చట్టరీత్య చర్య ప్రభుత్వం తీసుకొని నిషేధించబడిన పొగ ఉత్పత్తులను గుట్కాలు అమ్మినా లేదా సరఫరా చేసిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకునబడును అని ముల్కనర్ ఎస్సై సాయిబాబా తెలిపారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అమిత్ షా కేంద్ర హోమ్ శాఖ మంత్రి పదవికి రాజీనామా చేయాలి



ఎల్కతుర్తి మండలం నీలగిరి వార్త ప్రతినిధి

మాల మహానాడు మండల అధ్యక్షుడు పప్పుల గంగాధర్ ఆధ్వర్యంలో పార్లమెంటు ఉభయ సభల్లో అమిత్ షా కి అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు ఎల్కతుర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ కి పూలమాల తో గణంగా సత్కారించిన అనంతరం పప్పుల గంగాధర్ మాట్లాడుతూ కేంద్ర హోంశాఖ మంత్రి అమితాషా బేషరత్ గా మంత్రి పదవికి రాజీనామా చేయాలిని డిమాండ్ చేశారు లేని పక్షం లో భారీ ఎత్తున నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తామని హెచ్చరించారు .భారత రాజ్యాంగంపై పార్లమెంట్లో చర్చ జరుగుతున్న సందర్భంలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా బాబాసాహెబ్ అంబేద్కర్ పై ఇష్టానుసారంగా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఈరోజు ఎల్కతుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ మరియు వివిధ దళిత బహుజన సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో హన్మకొండ నగర మాల మహానాడు అధ్యక్షులు పనికిల శ్రీనివాస్. మాల మహానాడు హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్ ఆరే కిషోర్. నియోజకవర్గ మీడియా సెల్ కన్వీనర్ జాల శ్రీనివాస్. డిహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు నిమ్మల మనోహర్ మాల మహానాడు మండల ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీనివాస్. బుద్ధిష్ట్ సొసైటీ నాయకులు పర్లపల్లి పృథ్వీరాజ్. కామర లక్ష్మణ్. కాంగ్రెస్ జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి శనిగరపు వెంకటేష్. భవన నిర్మాణ సంక్షేమ మండలి అధ్యక్షులు రేణిగుంట్ల సాంబయ్య. ఎల్కతుర్తి కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్. ఎల్కతుర్తి ఆటో యూనియన్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం





హయత్ నగర్ నీలగిరి వార్త (డిసెంబర్ 21): సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిదని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ కేంద్రం లోని తన క్యాంప్ కార్యాలయంలో భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని 17 మంది లబ్ధిదారులకు7 లక్షల 17 వేల 5వందల రూపాయల చెక్కులను భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ...సీఎం ఆర్ఎఫ్ పేదలకు వరం లాంటిదని, ఆపదలో మెరుగైన వైద్యం కోసం కార్పొరేట్ ఆసుపత్రిలో చేరిన పేదల కోసం ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.

## చెక్కు అందజేత



నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్ రాష్ట్రముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును పంపిణీ చేసిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరుణ్ కుమార్ దేశ్ ముఖ్..హుజూర్ నగర్ మండలం బూరుగడ్డ గ్రామానికి చెందిన ఇరుగు నవీన్ కు ఇటీవల యాక్సిడెంట్ జరిగి చికిత్స పొందుతూ ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. మంజూరైన రూ.15,000 చెక్కును శనివారం బాధితునికి అందజేశారు.ఈ పంపిణి కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు యరగాని భిక్షం,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మంచాల తిరుపతి మరణం తీరనిలోటు

**- సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర నాయకులు మంచాల వెంకటస్వామి**



భీమదేవరపల్లి నీలగిరి వార్త

హనుమకొండ జిల్లా వంగర చెందిన మంచాల తిరుపతి మరణం తమ కుటుంబంతో పాటుగా సిపిఐ పార్టీకి తీరని లోటని తిరుపతి సోదరుడు, వంగర మాజీ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర నాయకులు మంచాల వెంకటస్వామి ఆవేదన వ్యక్తం చేశారు. భీమదేవరపల్లి మండలం వంగర గ్రామానికి చెందిన సిపిఐ నాయకుడు మంచాల తిరుపతి సంస్మరణ సభ సిపిఐ మండల కార్యదర్శి ఆదరి శ్రీనివాస్ అధ్యక్షతన శనివారం వంగరలో జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ మంచాల తిరుపతి మరణం సిపిఐ పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి తమ పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు అరకాల అజయ్ కుమార్ మాట్లాడుతూ మంచాల తిరుపతి పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేశారని వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ బిజిగిరి శ్రీనివాస్ , సిపిఐ హనుమకొండ కరీంనగర్ జిల్లా కార్యదర్శులు కర్రె బిక్షపతి, మర్రి వెంకటస్వామి జెఏసి నాయకులు కవ్వా లక్ష్మారెడ్డి దేగల సారయ్య రేణిగుంట్ల బిక్షపతి మాట్ల వెంకటస్వామి సీనియర్ జర్నలిస్టులు తాళ్లపల్లి సురేందర్ కొలుగురి శ్రీనివాస్ మాడుగుల రాజకుమార్ రమేష్ లతోపాటు తదితరులు.

## కేవల్ కిషన్ ముదిరాజ్ 64వ వర్ధంతి జాతరను విజయవంతం చేయండి

నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:డిసెంబర్ 21:



ఈ నెల 26 నాడు పొలంపల్లి గ్రామం,చేగుంట మండలం, మెదక్ జిల్లాలో జరిగే కామ్రేడ్ కేవల్ కిషన్ 64వ వర్ధంతి జాతరకు సంబంధించిన ఆహ్వాన పత్రికను మన ముదిరాజ్ మహా సభ రాష్ట్ర కార్యాలయంలో ఆవిష్కరించా రు. ఈ ముదిరాజ్ నాయకులు మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం జీవితకాలం పోరాటం చేసిన నాయకుడు తన స్వంత భూమిని పేదలకు దానం చేసి భూస్వాముల చేతిలో ఉన్న భూములను స్వాధీనం చేసుకొని పేదలకు పంపిణీ చేసిన కామ్రేడ్ కేవల్ కిషన్ ముదిరాజ్ వర్ధంతి సందర్భంగా ప్రతి సంవత్సరం పొలంపల్లి లో జరిగే జాతర ను ముదిరాజ్ లు బీసీ లు, ఇతర కులాల పరిసర ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.అలాగే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీలు కుల సంఘాలు ముదిరాజ్ లు రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడి అక్కడ కామ్రేడ్ కేవల్ కిషన్ కి ఘన నివాళులు అర్పించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి డాక్టర్ మద్దెల సంతోష్ ముదిరాజ్,శైలేంద్ర, శివయ్య ముదిరాజ్, రాష్ట్ర కోశాధికారి బైండ్ల సత్యనారాయణ ముదిరాజ్, బోయిని ఆంజనేయులు, బోయిని దుర్గేష్,పాపన్నపేట శ్రీనివాస్,తలారి సంతోష్ తిప్పాపురం కృష్ణగౌడ్, ఎడ్డపాల ప్రభు,మలేషం తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ ఈటెల రాజేందర్ కామ్రేడ్ కేవల్ కిషన్ ముదిరాజ్ 64 వ వర్ధంతి జాతరకు రావాలని ఆహ్వాన పత్రిక

**బిజెపి రాష్ట్ర కోశాధికారి బైండ్ల సత్యనారాయణ**

నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:డిసెంబర్ 21:



మెదక్ జిల్లా చేగుంట మండలంలోని పొలంపల్లి గ్రామ శివారు ప్రాంతంలోని హైవే రోడ్డు ప్రక్కన పొలంపల్లి గ్రామానికి చెందిన కామ్రేడ్ కేవల్ కిషన్ ను తేదీ 26 డిసెంబర్ 1960 సంవత్సరం లో తన సొంత భూమిని పేద ప్రజలకు పంచి పెడుతూ వస్తుండగా అప్పటి నాయకులు ఓర్వజాలకనే ఆయనను హత్య చేశారని రాష్ట్ర కోశాధికారి బైండ్ల సత్యనారాయణ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయనను హత్య చేసిన స్థలంలోని గ్రామ శివారు ప్రాంతంలో ఆయన విగ్రహాలను ఏర్పాటు చేశారు. అదే స్థలంలో ఈనెల 26 వ తేదీన జరిగే కామ్రేడ్ కేవల్ కిషన్ 64 వ వర్ధంతి జాతరకు మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ క్యాంప్ కార్యాలయా నికి మెదక్ నియోజకవర్గం నుండి అరేయ్ ముదిరాజులం దరూ వెళ్లి ఆయనతో కలిసి ఈ జాతర ఉత్సవాలకు తప్పనిసరిగా రావాలని ఈటెల రాజేందర్ ముదిరాజ్ కు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఎవరే గూగుల్ నేను తప్పనిసరిగా వస్తానని ఆయన ఆహ్వాన పత్రికను తీసుకొని సంతోషం వ్యక్తం చేశారు. మెదక్ నియోజకవర్గం నుండి వెళ్లిన ముదిరాజ్ నాయకులు మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం జీవితకాలం పోరాటం చేసిన నాయకుడు తన స్వంత భూమిని పేదలకు దానం చేసి భూస్వాముల చేతిలో ఉన్న భూములను స్వాధీనం చేసుకొని పేదలకు పంపిణీ చేసిన కామ్రేడ్ కేవల్ కిషన్ ముదిరాజ్ వర్ధంతి సందర్భంగా ప్రతి సంవత్సరం పొలంపల్లిలో జరిగే జాతరను ముదిరాజ్ లు బీసీ లు,ఇతర కులాల పరిసర ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతంగా ఎడ్ల బండ్లను తింపుతారు,బండ్లు బోనాలతో డబ్బులు, బ్యాండు బాజలతో పోతరాజు,శివసత్తుల బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారని ఆయన తెలిపారు. అలాగే ఆయన చనిపోయిన నాటి నుండి నేటి వరకు ప్రతి సంవత్సరం డిసెంబర్ 26వ తేదీన ఇలాంటి ఉత్సవాలను పరిసర ప్రాంతాల ప్రజలందరూ ముదిరాజుల అందరూ అత్యధిక సంఖ్యలో పాల్గొని ఘనంగా ఏర్పాట్లు చేస్తారని ఆయన తెలిపారు.అలాగే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీలు కుల సంఘాలు ముదిరాజ్ లు రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడి అక్కడకు వచ్చి కామ్రేడ్ కేవల్ కిషన్ కు ఘన నివాళులు అర్పించాలని పిలుపునిచ్చా రు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి డాక్టర్ మద్దెల సంతోష్ ముదిరాజ్,శైలేంద్ర, శివయ్య ముదిరాజ్, రాష్ట్ర కోశాధికారి బైండ్ల సత్యనారాయణ ముదిరాజ్, బోయిని ఆంజనేయులు, బోయిని దుర్గేష్,పాపన్నపేట శ్రీనివాస్, తలారి సంతోష్ తిప్పాపురం కృష్ణగౌడ్, ఎడ్డపాల ప్రభు,మలేషంతోపాటు పాల్గొన్నారు.

## దూసుకొచ్చిన డీసీఎం ముగ్గురు మృతి

**ఉర్సు సమయంలో రోడ్డుపై తినుబండారాల దుకాణాలను తొలగించాలి**

**గత సంవత్సరం ఇదే రోజున రోడ్డు ప్రమాదానికి గురై యువకుడు మృతి**

**ట్రాఫిక్ జాగ్రత్తలు పాటించాలి అనుకున్న పట్టణ ప్రజలు.**

**రాత్రి సమయంలో విద్యుత్తు వెలుగులు లేకపోవడంతో ప్రమాదాలు**

**ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలి.**

**పెద్ద ఎత్తున తరలివస్తున్న భక్తులు రోడ్డుపైనే సంచరిస్తున్నారు**

**తోపుడు బండ్లను తొలగించాలంటున్న ప్రజలు పట్టణ ప్రజలు**



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలో అనాదిగా వస్తున్న పెద్ద దర్గా ఉర్సు ఉత్సవాలలో ఎర్రారం గ్రామానికి చెందిన ముస్లిం సోదరులు ప్రతి సంవత్సరం ఉర్సు ఉత్సవాల్లో పాల్గొంటుంటారు. శుక్రవారం ఉర్సులో పాల్గొని శనివారం ఉదయం తిరిగి ప్రయాణంలో అక్కడే కూర్చొని ఉన్న తాటి కోలు ఎర్రారం గ్రామానికి చెందిన ఒక మహిళ ఇద్దరు పురుషులు డీసీఎం ఢీకొనడంతో ఘోర రోడ్డు ప్రమాదంలో మరణించారు. నిద్రమత్తులో ఉన్న డీసీఎం డ్రైవర్ ఒక్కసారిగా గొర్రెలను తప్పించబోయి శనివారం దేవరకొండ లోని పెద్ద దర్గా వద్దకూర్చొని ఉన్న ముగ్గురిని ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందారు.

మహమ్మద్ నజీరుద్దీన్ (60)

షేక్ హాజీ మియా ( 56)

మహమ్మద్ నభిన (35) మృతి చెందారు.మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ నరసింహులు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి డ్రైవర్ని అదుపులోతీసుకున్నట్లువారు తెలిపారు.



## శ్రద్ధాంజలి





హయత్ నగర్ నీలగిరి వార్త (డిసెంబర్21): సివగౌని సుధాకర్ గౌడ్ 14వ, వర్ధంతి సందర్భంగా శనివారం వారి కుటుంబం సభ్యులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా అర్పించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

## ప్రజలందరిపై క్రీస్తు దీవెనలు ప్రసరించాలి

**డాక్టర్ రెవరెండ్ లాకు నాయక్ రీచ్ ఇండియా వ్యవస్థాపకులు**

**బిబిగూడెం రీచ్ ఇండియా చర్చి నందు ఘనంగా 22వ యునైటెడ్ గ్రాండ్ సెమి క్రిస్మస్ వేడుకలు**

**పాల్గొన్న పలువురు పాస్టర్ లు**



నీలగిరి వార్త, సూర్యాపేట:–

ఏసుక్రీస్తు లోక రక్షకుడని, క్రీస్తు దీవెనలు ప్రజలందరిపై వుండాలని రీచ్ ఇండియా వ్యవస్థాపకులు డాక్టర్ రెవరెండ్ లాకు నాయక్ అన్నారు. బీబీ గూడెం రీచ్ ఇండియా చర్చి నందు శనివారం నాడు 22వ యునైటెడ్ గ్రాండ్ సెమి క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లాకు నాయక్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు బోధనలు ఆచరణీయమని, మానవాళికి శాంతిని ప్రసాదిస్తాయని అన్నారు. ఏసుక్రీస్తు తనను నమ్ముకుని తన చెంతకు చేరినవారికి అన్ని కష్టాలు, భాధల నుండి విముక్తి కలిగిస్తాడని అన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి క్రిస్మస్ కీర్తనలు ఆలపించారు. క్రిస్మస్ సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాస్టర్‌లు మాట్లాడుతూ ఒక క్రైస్తవ పాఠశాలలో చదువుకున్న లాకునాయక్ రీచ్ ఇండియా చర్చిని స్థాపించి దేశవ్యాప్తంగా తమ సేవలను విస్తరించారని అన్నారు. ఈ సందర్భంగా జనవరి నెల 12,13,14 వ తేదీలలో సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కాలేజి నందు నిర్వహించే ఆశీర్వాద సువార్త స్వస్తత మహాసభల పోస్టర్ ను ఆహ్వాన సంఘం బిషప్ దుర్గం ప్రభాకర్ మరియు పాస్టర్ ల చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రెవ. డానియల్ , రెవ. గాబ్రియాల్, బిషప్ దుర్గం ప్రభాకర్, రెవ. జాన్ మార్క్ రెవ. జేమ్స్, రెవ. హజరయ్య, ధరావత్ రేణుక నాయక్,లింగనాయక్, సైదా నాయక్, సుందర్ బాబు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## దేశప్రజల మనోభావాలను గాయపరిచారు: పల్లె వెంకటరెడ్డి సిపిఎం పట్టణ కార్యదర్శి



నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్

పార్లమెంట్ సాక్షిగా హోంమంత్రి అమిత్ షా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ ను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసి దేశప్రజల మనోభావాలను గాయపరచాడని సిపిఎం పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి అన్నారు.షా అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా శనివారం పట్టణంలో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం మాట్లాడుతూ బీజేపీ మొదటినుండి రాజ్యాంగాన్ని మార్చాలని,మనువాద లక్షణాలతో కూడిన రాజ్యాంగాన్ని తీసుకురావాలని చూస్తోందన్నారు. మతచాందసవాద లక్షణాలు షా వ్యాఖ్యలతో వారి నిజస్వరూపం బయటపడినట్లు అయిందన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే పదవులు అనుభవిస్తున్న, అత్యున్నత స్థానంలో ఉన్నత వ్యక్తులు మాట్లాడవలసిన మాటలు కావని,వెంటనే దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని, రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో విద్యావంతుల వేదిక నాయకులు దేవదానం,పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం,వట్టేపు సైదులు,రూరల్ కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, పట్టణ కమిటీ సభ్యులు శీలం శ్రీను,తుమ్మ కొమ్మయోన,రేపాకుల మురళి,చిన్నం వీరమల్లు,ఎలక సోమయ్య గౌడ్,పాశం వెంకట నారాయణ,జక్కుల వెంకటేశ్వర్లు, శీలం సాంబయ్య,శీలం వెంకన్న,పాశం వీరబాబు, నకినబోయినశంభయ్య,దుగ్గి వేణు, పంగా వెంకటి,ముసిని శంభయ్య, ఇంటి తిరపయ్య,కిషోర్ కుమార్, వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

## ఆసక్తి గల రైతులు మట్టి నమూనాలు అందించండి



### మండల వ్యవసాయఅధికారి బుంగరాజు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: డిసెంబర్ 21**

మునగాల:సూర్యాపేట జిల్లావ్యవసాయశాఖ ఆదేశాలమేరకు మునగాల మండలానికి ఈయాసంగి సీజన్ కి 677 మట్టినమూనాల సేకరణ లక్ష్యం కేటాయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సంబంధిత వ్యవసాయవిస్తరణ అధికారులు మట్టి నమూ నాలని వారి క్లస్టర్ పరిధిలోనిగ్రామాల నుండి సేకరిస్తున్నారు. కావునరైతులుఎవరైనా,మట్టి నమూనాలు ఇవ్వదలుచుకుంటే సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి సమాచారం ఇవ్వ గలరు. రేపాల, మునగాల,నేలమర్రి, బరాకతు గూడెం ,గ్రామాల నుంచి ప్రస్తుతం నమూనాలు స్వీకరిస్తున్నారు, ఈకార్యక్రమంలో,మండల వ్యవసాయ అధికారి బుంగ రాజు, వ్యవసాయ విస్తరణ అధికారులు నాగు,రేష్మ, రమ్య,భవాని, మరియు రైతులుతదితరులు పాల్గొన్నారు.

## భక్తిభావంతోనే శాంతియుత సమాజం నెలకొంటుంది శబరిమలై యాత్రకు బయలుదేరిన అయ్యప్ప స్వాములుబృందం

### 18వ పడి నారికేళ తోకల సైదులు గురుస్వామి



**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: డిసెంబర్ 21**

మునగాల:మండల పరిధిలోని రేపాల గ్రామంలో శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం శరణు గోషతో మార్మోగింది. 18వ పడి నారికేల తోకల సైదులు గురుస్వామి,21వ తారీకు ఉదయం నిర్వహించిన గణేష్ హోమం అయ్యప్పస్వామి మండల దీక్ష ఇరుముడి కార్యక్రమం ఘనంగా జరిగింది.వేదపండితులు పలువురు అయ్యప్ప గురుస్వాములు ఇరుముడి కార్యక్రమం సాంప్రదాయ బద్ధంగా శాస్రోత్తంగా నిర్వహించారు.ప్రత్యేక వేదికపై అయ్యప్ప, గణపతి, సుబ్రమణ్య ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలనునిర్వహించారు. పంచామృత అభిషేకం నిర్వహించి అర్చన,అష్టోత్తర శతనావలి జరిపారు,ఇరుముడి కార్యక్రమానికి ప్రత్యేకంగా నిర్వహించిన 18వ పడినారి నారికేలతోకల సైదులు గురుస్వామి కర్పూర హరతులను వెలిగించి స్వాములకు హారతి ఇచ్చారు,అనంతరం స్వాములకు తీర్ధ ప్రసాదాలు,అందజేశారు. అనంతరం స్వాములకి ఇరుముడి మూటను శిరమున దాల్చి శరణు ఘోష వేడుకుంటూ శబరిమల యాత్ర బయలుదేరారు,ఈ సందర్భంగా తోకల సైదులు గురుస్వామి మాట్లాడాతూ,భక్తిభావం అలవర్చుకున్నప్పుడే శాంతియుత సమాజం నెలకొంటుందన్నారు. అయ్యప్ప మాలధరించడం అంటే ఎన్నో జన్మ జన్మల పుణ్యఫలం అని అన్నారు.స్వామివారి ఆజ్ఞ లేనిదే ఏది కూడా జరగదన్నారు. ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక భావన కలిగి ఉండాలని సూచించారు.ఇట్టి కార్యక్ర మంలో పీఠం గురుస్వామి సన్నాయిల సైదులు గురుస్వామి ,చిట్యాల మోహన్ రెడ్డి గురుస్వామి, రావులపెంట రమేష్ గురుస్వామి,పొనుగోటి రంగా గురుస్వామి, సారిక చిన్నరామయ్య గురుస్వామి, రావు శ్రీనివాస్ రెడ్డి, గురుస్వామి, సారిక పెద్దరామయ్య, స్వామి కన్నెస్వాములు కత్తి స్వాములు గంటస్వాములు గదాస్వాములు పేరుస్వాములు భక్తులుగ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రవెల్లి ముత్యాలమ్మ దేవాలయంలో పూజలు

### దేవాలయంలో మౌళిక వసతులు కల్పించాలి

### జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పంతంగి వీరస్వామి గౌడ్.



**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట పట్టణం లోని తాళ్ల గడ్డ లోని ఇంద్రవెల్లి ముత్యాలమ్మ దేవాలయంలో శనివారం గౌడ సంఘం కుల పెద్దలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పంతంగి వీరస్వామి గౌడ్ ఆధ్వర్యంలో దేవాలయం లో కుల పెద్దలు దేవాలయం చైర్మన్ బైరు వెంకన్న గౌడ్, లైన్స్ క్లబ్ సర్వీస్ చైర్మన్ కుమ్మరికుంట్ల లింగయ్య జై గౌడ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జలగం సత్యం గౌడ్ సూర్యాపేట గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు కేక్కి రేణి నాగయ్య తో కలిసి పూజలు చేశారు.ఈ సందర్భంగా పంతంగి వీరస్వామి గౌడ్ అయన మాట్లాడుతు సూర్యాపేట పట్టణనికి చెందిన ఐతగాని మల్లయ్య కుమారుడి వివాహ మహోత్సవం సందర్భంగా దేవాలయం లో తోరణాలతో అలంకరణ చేసి కుల పెద్దలతో కలిసి కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించిన్నట్లు చెప్పారు. ఇంద్రవెల్లి ముత్యాలమ్మ ఆశీస్సులు ప్రజలకు ఉండాలని కోరుకున్నట్లు చెప్పారు. దేవాలయం లో భక్తుల సౌకర్యర్థం మౌళిక వసతులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎంతో పేరు గాంచిన ఇంద్రవెల్లి ముత్యాలమ్మ దేవాలయం అభివృద్ధి లో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఐతగాని మల్లయ్య కుమారుడు డాక్టర్ సందీప్ గౌడ్ వివాహ మహోత్సవం సందర్భంగా అయన నివాసంలో మామిడి తోరణాల అలంకరణ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంద్రవెల్లి ముత్యాలమ్మ గుడి చైర్మన్ బైరు వెంకన్న గౌడ్ సూర్యాపేట లైన్స్ క్లబ్ సర్వీస్ చైర్మన్ కుమ్మరికుంట లింగయ్య జై గౌడ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జలగం సత్యం గౌడ్ సూర్యాపేట జిల్లా గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు కెక్కిరేణి నాగయ్య గౌడ్,రాపర్తి శ్రీనివాస్ గౌడ్ కౌన్సిలర్, రాపర్తి శ్రీనివాస్ గౌడ్, బూర బాల సైదులు గౌడ్, కెక్కిరేణి ఆనంద్ గౌడ్,రాపర్తి రాము,నర్సింగ్ నాగరాజు, రాపర్తి సైదులు, బైరు నాగరాజు,కెక్కిరేణి యాదగిరి,రాపర్తి జానయ్య, దుర్గయ్య, రమేష్,లక్ష్మయ్య, సైదులు, నాగరాజు, నాగేందర్,సైదులు, పాపయ్య, రమేష్,పర్శి, దేవేందర్, నగేష్,మహేష్, అంజయ్య,పాల సైదులు,మరయ్య తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండలో శ్రీ అయ్యప్ప మండల పూజ మహోత్సవం

### అయ్యప్ప నామస్మరణతో మారు మోగిన దేవాలయం
### భజనలు కీర్తనలు పాటలతో అలరించిన అయ్యప్ప స్వాములు
### పెద్ద ఎత్తున హాజరైన భక్తులు
### భక్తులకు ప్రసాదాలు అన్న ప్రసాదం వితరణ
### అభిషేకధాత కాయతీ నారాయణరెడ్డిని సన్మానించిన ఆలయ కమిటీ





**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి 38వ మండల పూజ మహోత్సవం శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం తెల్లవారుజామున స్వామి వారికి అభిషేకం అర్చనలు నిర్వహించి కేరళ వాయిద్యాలతో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం నుండి ద్రవ్యాలను ట్రస్ట్ కమిటీ సభ్యులు దేవాలయానికి తీసుకొచ్చారు. స్వామివారికి అత్యంత వైభవంగా కన్నుల పండుగగా స్వామి వారిని కొలుస్తూ భజనలు కీర్తనలతో దేవాలయం మారుమోగింది. అయ్యప్ప శరణం శరణం అయ్యప్ప అంటూ భక్తులు కీర్తనలు ఆలపించగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో అలరించాయి. భక్తులకు అన్న ప్రసాదం వితరణ చేశారు .ఈ సందర్భంగా అభిషేకధాత కాయితి నారాయణరెడ్డిచే గురు స్వామి చెలువేరు చంద్రమౌళి పెండెం కార్ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించగా స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు .ఈ సందర్భంగా విశేషంగా హాజరైన భక్తులు అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు చిలువేరు చంద్రమౌళి అధ్యక్షులు పెండెంకర్ నాగేశ్వరరావు ప్రధాన కార్యదర్శి సోమ నరేందర్ కోశాధికారి చిలువేరు శ్రీనివాస్ ట్రస్ట్ సభ్యులు రవీందర్ గౌడ్ చేరిపల్లి గోపర్ల శ్రీను నీల సంజీవ్ కుమార్ పాల్గొనగా అన్నప్రసాదానికి జాల నరసింహారెడ్డి జాల తిలక్ రెడ్డి 15 క్వింటాళ్ల బియ్యాన్ని అందించారు.

## ఎన్ హెచ్ ఆర్ సికి వృద్ధురాలు ఫిర్యాదు

### తన భూమిని కొడుకుకు మనవడికి రిజిస్ట్రేషన్ చేశానన్న వృద్ధురాలు
### తిండి పెట్టడం లేదని ఆవేదన
### తనకు జీవన భృతి ఇప్పించాలని ఎన్ హెచ్ ఆర్ సి ని కోరిన వృద్ధురాలు
### ఆర్డీవోకు ఫిర్యాదు చేసిన ఎన్ హెచ్ ఆర్ సి
### స్పందించిన ఆర్డిఓ రమణారెడ్డి
### ఎన్ హెచ్ ఆర్ సి కి కృతజ్ఞతలు తెలియజేసిన పగిళ్ల లక్ష్మమ్మ






**దేవరకొండ నీలగిరి వార్త**

కని పెంచి పెద్ద చేసిన కొడుకు వృద్ధాప్యంలో తనకు ఆసరాగా ఉంటాడని ఉన్న ఏడెకరాల భూమిని మనవడు కొడుకుకు రాసిచ్చానని అచేతన స్థితిలో తనకు గూడు లేక బుక్కడు అన్నం పెట్టలేని పరిస్థితుల్లో న్యాయం చేయాలని ఎన్ హెచ్ ఆర్ సి కి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసింది. వివరాల్లోకి వెళ్తే పిఏపల్లి మండలంలోని వద్దిపట్ల గ్రామానికి చెందిన పగిళ్ల లక్ష్మమ్మ కు ముగ్గురు కుమార్తెలు ఒక కుమారుడు తనకున్న భూమిని కొడుకు మనవడికి అందించాలని కొడుకు మనవడు తనను ఇప్పుడు పట్టించుకోవడంలేదని పట్టడన్న పెట్టే వాళ్ళు కూడా లేరని ఉన్న భూమిని వారికి ఇవ్వడంతో తనని ఇప్పుడు పట్టించుకోవడంలేదని ఎన్ హెచ్ ఆర్ సి కి రాష్ట్ర అధ్యక్షులు ఆర్.బి రాథోడ్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ పాషకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. శనివారం ఫిర్యాదుని తీసుకొని ఆర్డీవో రమణారెడ్డిని కలిశారు. స్పందించిన ఆర్డీవో రమణారెడ్డి లక్ష్మమ్మ కుమారుడిని పిలిపించి సత్వర న్యాయం చేయడం కోసం అన్ని ప్రయత్నాలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఆర్.బి రాథోడ్ ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ పాషా, రాష్ట్ర లీగల్ సెల్ జున్నుదయ మండల దేవరకొండ మండల అధ్యక్షులు ముసిని అంజన్, అంకురి రాజేష్, అల్తాఫ్, గార్లపాటి శీను ,ఆనంద్ మాధవ్, మహేందర్, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ను అవమానించిన అమిత్ షా ను బర్తరఫ్ చేయాలి



### మతోన్మాదుల నుండి దేశాన్ని రక్షించుకోవాలి
### సిపిఎం జిల్లా కార్యదర్శి నాగార్జున రెడ్డి

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

రాజ్యాంగ నిర్మా త అంబేద్కర్ పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన అవమానకర వ్యాఖ్యలు బాధాకరమని, తక్షణమే ఆయనను మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగిన సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పై అమిత్ షా అహంకారపూరితమైన ,తిరస్కార స్వరంతో మాట్లాడడం తన అహంకారాన్ని రుజువు చేసిందన్నారు. భారతదేశ లౌకిక , ప్రగతిశీల రాజ్యాంగ రూపశిల్పి పైన చూపిన అగౌరవాన్ని, అపహాస్యం చేయడానికి ప్రయత్నించారని విమర్శించారు. ఈ అవమానకరమైన వ్యాఖ్యలకు బాధ్యత వహిస్తూ హోం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ వ్యాఖ్యలు కేవలం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పైన చేసినవి మాత్రమే కాదని,సామాజిక న్యాయం కోసం పోరాటాన్ని కొనసాగిస్తున్న లక్షలాది మంది అణగారిన వ్యక్తులకు జరిగిన అవమానమన్నారు .తక్షణమే అతన్ని బర్తరఫ్ చేయాలన్నారు. భారత ప్రజలపై మనువాద భావజాలాన్ని రుద్దేందుకు ఈ శక్తులు అవిశ్రాంతంగా పనిచేస్తున్నాయని చెప్పారు.అమిత్ షా , బిజెపి పార్టీ వారి ఆలోచనలు కులతత్వంతో ఉన్నాయని, రాజ్యాంగం పట్ల నిజమైన గౌరవం లేదని ,ఇది మరోసారి రుజువయిందన్నారు. ఎన్నికల సమయంలోనే కాకుండా ఆర్ఎస్ఎస్ ,బిజెపి తరచుగా వ్యక్తం చేసే అసహనం, భారతదేశంలో సామాజిక న్యాయం , సమానత్వం కోసం డాక్టర్ అంబేద్కర్ పోరాడి నడిపిన ఉద్యమాలు , ఆదర్శాల పట్ల వారి లోతైన ద్వేషాన్ని వెల్లడిస్తుందన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కో లిశెట్టి యాదగిరిరావు, పారేపల్లి శేఖర్ రావు, ములకలపల్లి రాములు, నాగారపు పాండు, మట్టి పెల్లి సైదులు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కేరళ మోడల్ హైస్కూల్‌లో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం



**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జన్మదినోత్సవం సందర్భంగా జాతీయ గణిత దినోత్సవం డిసెంబర్ 22ను పురస్కరించుకొని వేములవాడ పట్టణంలోని ఉప్పుగడ్డ మరియు సాయి నగర్ వీధిలో గల కేరళ మోడల్ స్కూల్స్ లో శనివారం తేదీ 21 డిసెంబర్ రోజున జాతీయ గణిత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా పలువురు విద్యార్థినీ విద్యార్థులు గణితం యొక్క ప్రాముఖ్యతను అలాగే జీవితంలో గణిత శాస్త్రం వల్ల కలిగే లాభాలను అద్భుతంగా వివరించారు అనంతరం వారు రూపొందించిన పలు గణిత శాస్త్ర నమూనాలు మరియు ప్రాజెక్టు పనులు అందరినీ విశేషంగా ఆకట్టు కున్నాయి కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి సతీ మనోజ్ కుమార్ మాట్లాడుతూ అతి చిన్న వయసులో గణితంలో పట్టు సాధించి గణిత శాస్త్ర పితామహుడిగా పేరుగాంచిన శ్రీనివాస రామానుజన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని 2012వ సంవత్సరంలో అప్పటి ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ డిసెంబర్ 22వ తేదీని జాతీయ గణిత దినోత్సవంగా ప్రకటించారని తెలియజేశారు ఈ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశం యువతరాన్ని గణితం వైపు ప్రేరేపించడం మరియు ప్రోత్సహించడం అని విద్యార్థులు గణితం పట్ల భయం వీడి అందులో మంచి పట్టు సాధించాలని కోరారు శ్రీనివాస రామానుజన్ జీవిత ఆధారంగా అనంతం తెలిసిన మనిషి చిత్రం కూడా విడుదలైనట్లు తెలిపారు ఈ సందర్భంగా విద్యార్థులకు జాతీయ గణిత దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల బృందం మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు తెలంగాణ రాష్ట్రప్రభుత్వం వారు నిర్వహించు క్రిస్మస్ ప్రేమవిందు




**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: డిసెంబర్ 21**

మునగాల:తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం నిర్వహించు మునగాల, మోతే, నడిగూడెం,మండలాల పేద క్రైస్తవులకు,క్రిస్మస్ ప్రేమవిందు కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా: రాష్ట్రనీటిపారుదల%ు% పౌరసరఫరాలశాఖమంత్రి కెప్టెన్ ఉత్తంకుమార్ రెడ్డి,కోదాడ శాసనసభ్యులు ఉత్తం పద్మావతి రెడ్డి, విశిష్టఅతిధి కోదాడ ఆర్డిఓ సిహెచ్ సూర్యనారాయణ, హాజరవుతున్నారని,ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులు మునగాలమండలతహసిల్దార్ వలిగొండ ఆంజనేయులు, నిర్వహిస్తారని,ఈకార్యక్రమం ఆదివారం సాయంత్రం 6 గంటలకు మునగాలమండలకేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ఆడిటోరియం మునగాలనందు, నిర్వహిస్తున్నారని, సి.సి.ఓ.సి. కమిటీమునగాల,మోతే, నడిగూడెం, మండలాల సీసీ ఓసి కమిటీ నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలిపారు.

## సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం 18వ వార్షికోత్సవ కరపత్రాల ఆవిష్కరణ



**నీలగిరి వార్త /డిసెంబర్ 21 నల్గొండ జిల్లా ప్రతినిధి :శంకర్**

సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం నల్గొండ జిల్లా 18వ వార్షికోత్సవ మహాసభల కరపత్రాలను శనివారం మిర్యాలగూడ పట్టణంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షుడు బందనకంటి ద్రోణాచారి అధ్యక్షత వహించారు.కరపత్రాలను సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మునీర్, మండల కార్యదర్శి మచ్చ లక్ష్మణ్, డివిజన్ అధ్యక్షుడు ఎస్కే హుస్సేన్, కార్యదర్శి రవికుమార్ కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గ్రామీణ వైద్యులు సమాజంలో కీలక పాత్ర పోషిస్తుండటాన్ని ప్రశంసించారు. వార్షికోత్సవ మహాసభలను విజయవంతంగా నిర్వహించేందుకు సభ్యులందరూ సేవా భావంతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.వార్షికోత్సవాలు సభ్యుల మధ్య ఐకమత్యాన్ని పెంపొందించడంతోపాటు, వైద్య రంగంలో కొత్త ఆవిష్కరణలు, సేవల మెరుగుదలకు ప్రోత్సహిస్తాయని వారు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో అంజయ్య, కరుణాకర్ రెడ్డి, గౌస్ పాషా, మస్తాన్, దస్తగిరి, రాజేంద్రప్రసాద్, మచ్చ వేణుగోపాల్, రమేష్ బాబు, నల్గొండ కార్యవర్గ సభ్యులు రాజశేఖర్, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## రాజన్న ఆలయ ఉద్యోగి పదవి విరమణ సందర్భంగా ఘనంగా సన్మానించిన ఆలయ ఉద్యోగుల సంఘం



**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ రాజన్న ఆలయంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న కే శ్రీనివాస్ రెడ్డి ఈరోజు పదవి విరమణ గావించిన సందర్భముగా ఓపెన్ స్లాబ్ లో నిర్వహించిన కార్యక్రమంలో కే శ్రీనివాస్ రెడ్డిని ఆలయ ఉద్యోగుల సంఘం కార్యదర్శి కూరగాయల శ్రీనివాస్ మరియు ఆలయ ఈ రాజేష్ లు శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ శ్రీమతి జయకుమారి మరియు పర్యవేక్షకులు సీనియర్ అసిస్టెంట్లు కూరగాయల శ్రీనివాస్ ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



వేములవాడ నియోజకవర్గం రుద్రంగి మండల కేంద్రానికి చెందిన మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కంటే రెడ్డి తండ్రి రాములు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా బాధిత కుటుంబాన్ని శనివారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు వారి వెంట సెస్ డైరెక్టర్ ఆకుల గంగారం రుద్రంగి మండల అధ్యక్షుడు తిరుపతి నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు దయ్యాల కమలాకర్ సీనియర్ నాయకులు గంగం మహేష్ మాడిశెట్టి ఆనందం చెప్యాల గణేష్ అంబటి రాములు దయ్యాల పెద్దులు కాదాసు లక్ష్మణ్ గెంటె ప్రశాంత్ వేములవాడ పట్టణ కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్ తదితరులు ఉన్నారు.

# రషీద్ మర్డర్ కేసు నిందుతుని అరెస్ట్

## చంపడానికి వాడిన కత్తి బైక్ పాస్ పోర్ట్ సెల్ ఫోన్ సీజ్

## వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

నిందుతుని వివరాలు. నూనె మనోహర్ తండ్రి మల్లయ్య వయసు 45 సంవత్సరాలు, కులం గొల్ల సాయినగర్, వేములవాడ. ఈ సందర్భంగా ఏఎస్పీ గా మాట్లాడుతూ తేదీ 18 వ తేది డిసెంబర్ రోజున సమయం ఉదయం 5 గంటలకు వేములవాడ లోని సాయి నగర్ లో డాక్యుమెంట్ రైటర్ ఎండి రషీద్ తండ్రి నాసర్ ముస్లిం గ్రామం సాయినగర్ వేములవాడ అను అతడిని చంపిన కేసు లో నిందితుడిని శనివారం రోజున పట్టుకున్నాము వేములవాడ సాయి నగర్ కు చెందిన నిందితుడు నూనె మనోహర్ అనునతడు ఉపాది నిమిత్తం బయటి దేశాలకు వెళ్ళగా తన భార్య రషీద్ తో అక్రమ సంబందం పెట్టుకోవడం తో నిందితుడు 45 రోజుల క్రితం ఇండియా కు వచ్చి తన భార్య తో అక్రమ సంబందం పెట్టుకున్న రషీద్ ని చంపితేనే తన భార్య తనతో ఉంటుందని బావించి గత కొద్ది రోజులుగా రషీద్ యొక్క కదలికలను గమనిస్తు రషీద్ ను ఏలాగైన చంపాలనుకొని పథకం ప్రకారం కొబ్బరి బొండాలు అమ్మే కత్తి తో రషీద్ పై విచక్షణ రహితంగా దాడి చేసి చంపాడు ఇట్టి కేసు ను ఛాలెంజింగ్ గా తీసుకొని సిఐ లు వీర ప్రసాద్ శ్రీనివాస్ మరియు ఎస్ఐ లు రమేశ్ మారుతి లు బృందాలుగా వీడిపోయి ఈ రోజు మద్యాహ్నం 12.00 గంటలకు మల్లారం రోడ్డు లో పట్టుకొన్నారు. నిందితుడి వద్ద నుండి నేరం చేయడానికి ఉపయోగించిన కత్తి ఫోన్ పాస్ పోర్ట్ మరియు ఒక బండిని స్వాదిన పర్చుకున్నాము నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించడం జరిగిందని ఏఎస్పీ తెలిపారు ఏఎస్పీ సిఐ లు వీర ప్రసాద్ శ్రీనివాస్ మరియు ఎస్ఐలు రమేశ్ మారుతిలను మరియు సిబ్బందిని అభినందించారు.

# మాటకు కట్టుబడి ఉన్న ప్రజా పాలన ప్రభుత్వం.అర్షం అశోక్



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

తెలంగాణ రాష్ట్రంలో శాసనసభ ఎన్నికల్లో సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీల ప్రకారము ఆరు గ్యారంటీలలో భాగంగా రాష్ట్రంలో ఇళ్లు లేని పేదలకు ఇందిరమ్మ పథకం ద్వారా ఇళ్లు అందించాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసు కుని చేపట్టిన సర్వే అన్ని జిల్లాలో జోరుగా సాగుతోంది ఆత్మకూర్ మండలం, నీరుకుళ్ళ గ్రామంలో శనివారం గ్రామ కార్యదర్శి జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇంటి సర్వే నిర్వహించారు ఈసర్వేను టిపిసిసి ఎస్సి సెల్ రాష్ట్ర కన్వీనర్ అర్షం అశోక్ పరిశీలించారు ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించే అధికారులు.దరఖాస్తుదారుడి అన్ని వివరాలను సేకరిస్తారని ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో ఎలాంటి ఆరోపణలు రాకుండా.తప్పులు జరగకుండా లబ్ధిదారులను ఎంపిక చేయడానికి చర్యలు తీసుకుంటోంది. ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తుల ఆధారంగా లబ్ధిదారులను ఎంపిక చేయనున్నారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి.. క్షేత్రస్థాయిలో సర్వే చేసి.. లబ్ధిదారులను ఎంపిక చేయనున్నారని ప్రతి దరఖాస్తుదారునికి ఖచ్చితంగా ఇందిరమ్మ ఇల్లు వస్తుందని ఎవరు దిగులు పడకూడదని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామ బిల్ కలెక్టర్ విష్ణు,మాజీ సర్పంచ్ వక్కల కుమార్, మాజీ వార్డ్ మెంబర్ అర్షం రాజ్ కుమార్ దుర్శెట్టి శ్రావణ్ సోషల్ మీడియా ఇంచార్జ్, యువజన నాయకుడు అర్షం రాజుకర్,అర్షం శ్రీనివాస్, గ్రామపంచాయతీ సిబ్బంది అర్షం రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల డిగ్రీ కళాశాలలో ప్రీ క్రిస్మస్ వేడుకలు



స్టాఫ్ రిపోర్టర్ వరంగల్.

సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రి వరంగల్ తూర్పు కళాశాలలో ప్రీ క్రిస్మస్ వేడుకలు కళాశాల ప్రిన్సిపల్ డా|| %ఎ% .రాధిక ఆధ్యర్యంలో ఘనంగా నిర్వహించారు .విద్యార్థులు క్రీస్తు జననాన్ని ప్రతిబింబించేవిధంగా క్రీస్తు చిత్రాలను శోభాయమానంగా తీర్చిదిద్దారు. సాంస్కృతిక కార్యక్రమాలను ఆనందోత్సాలతో జరుపుకుంటూ ప్రిన్సిపల్ చేతులమీదుగా కేక్ కట్ చేసి స్వీట్లను కేకును పంచుకున్నారు క్రీస్తు సందేశాలను తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వైస్ ప్రిన్సిపల్ అధ్యాపకులు విద్యార్థులు అందరూ పాల్గొన్నారు.

# ముమ్మరంగా పెట్రోలింగ్ బిట్స్ నిర్వహించాలి

## విధి నిర్వహణలో ఉత్తమా ప్రతిభ కనబర్చిన అధికారులకు సిబ్బందికి ప్రశంశ ప్రోత్సాహకాలు.

## జిల్లాలోని పోలీస్ అధికారులతో నేర సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



అధికారుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ నేరాల నియంత్రణకు గ్రామాల్లో పట్టణాల్లో ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించాలని జిల్లాలో నేరాలు జరుగుతున్న తీరు ఎక్కువగా నేరాలు జరుగుతున్న ప్రాంతాలు గుర్తించి ఆయా ప్రాంతాల్లో ప్రతి రోజు సాయంత్రం సమయంలో బీట్స్ (గస్తీ) ఏర్పాటు చేసి ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉండి ముందస్తు నేరా నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలనీ సూచించారు అండర్ ఇన్వెస్టిగేషన్లో ఉన్న కేసులను త్వరగా డిస్పోజల్ చేయాలన్నారు. పోక్సో ఎస్సీ ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయాలని ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండడంతో పాటు పూర్తి పారదర్శకంగా కేసును ఇన్వెస్టిగేషన్ చేయాలన్నారు దొంగతనాల పై అధికారులు సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించి నిఘాను పటిష్టం చేయాలని దొంగతనం కేసులల్లో ప్రతి రోజు కేసుల చెదనలో భాగంగా అన్ని కోణాల్లో ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఎస్ఓపి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి కేసులు చేధించాలని ప్రజలతో సత్సంబంధాలు ఏర్పరుచుకోని ఇన్ఫర్మేషన్ జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ల పరిధిలో గంజాయి పేకాట పిడిఎస్ రైస్ గుడుంబా ఇతర చట్ట వ్యతిరేకమైన నేరాలు, అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కేసులు నమోదు చేయాలని, ఇతర చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించాలని అధికారులకు ఆదేశించారు రోడ్డు ప్రమాదాలు జరగకుండా పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రతి రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని ఓవర్ స్పీడ్ ట్రిపుల్ డ్రైవింగ్మైనర్లు వాహనాలు నడుపుట లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించాలని అన్నారు. విధి నిర్వహణలో ఉత్తమా ప్రతిభ కనబర్చిన అధికారులకు,సిబ్బందిని అందినదించి ప్రశంశ ప్రోత్సాహకాలు అందించారు ఈ సమావేశంలో ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి సిఐ లు కృష్ణ మొగిలి శ్రీనివాస్ వీరప్రసాద్ శ్రీనివాస్ వెంకటేశ్వర్లు ఎస్ఐ లు ట్రాఫిక్ ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానమే..




కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్.



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా కలెక్టర్లో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జిల్లా రెడ్ క్రాస్ సహకారంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమనీ జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రక్తదానం ఏర్పాటు చేసినందుకు జిల్లా వ్యవసాయ అధికారి రాయుడు తిరుమల ప్రసాద్ను అభినందించడం జరిగింది. చిట్యాల వ్యవసాయ విస్తరణ అధికారిగా విధులు నిర్వహిస్తూ 26 సార్లు రక్తదానం చేసి ఆదర్శంగా నిలుస్తున్న రెడ్డిగారి అశోక్ రెడ్డిని సన్మానించడం జరిగింది.

ఈ సందర్భంగా రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ రాజన్న, సమన్వయకర్త డాక్టర్ బాలులు తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు అత్యధిక యూనిట్ల రక్తాన్ని అందజేసిన ఘనత కామారెడ్డి జిల్లాకు ఉన్నదనీ దీనిని ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ కూడా గుర్తించడం జరిగిందని, జిల్లాలో స్వచ్ఛందంగా చాలామంది రక్తదాతలు రక్తదానానికి ముందుకు రావడం తెలంగాణ రాష్ట్రంలోనే కామారెడ్డి జిల్లాను ఆదర్శంగా ఉంచారని కలెక్టర్ తెలియజేయడం జరిగింది.రక్తదానానికి ముందుకు వచ్చిన రక్తదాతలను అభినందించడం జరిగింది. 26 యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు నరాల వెంకట్ రెడ్డి,రెడ్ క్రాస్ సభ్యులు డాక్టర్ నరసింహాము,బ్లడ్ బ్యాంక్ సిబ్బంది ప్రమోద్,అమర్,అరుణ్,పోషెట్టి, జిల్లా వ్యాప్తంగా ఉన్న వ్యవసాయ అధికారులు పాల్గొనడం జరిగింది.

# రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయిన క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరచి బహుమతులు తీసుకురావాలి

## జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:




ముఖ్యమంత్రి కప్ 2024 రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయిన క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరచి బహుమతులు తీసుకరావాలనీ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సి.ఎం. కప్ జిల్లా స్థాయి క్రీడా పోటీలు ముగింపు కార్యక్రమం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించి విజేతలకు మెడల్స్ , ప్రశంసా పత్రాలను కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సి.ఎం. కప్ 2024 సందర్భంగా నిర్వహించిన క్రీడల్లో విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ నెల 7,8 తేదీల్లో గ్రామ పంచాయతీ, 10 నుండి 12 తేదీల్లో మండల, మున్సిపల్ స్థాయిల్లో, 16 నుండి 21 వరకు జిల్లా స్థాయిల్లో క్రీడలు నిర్వహించడం జరిగాయని, 8000 మంది క్రీడాకారులు గ్రామ స్థాయిల్లో 13 ఈవెంట్లలో పాల్గొన్నారని, ఒకవేయి మంది క్రీడాకారులు రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొననున్నారని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీల్లో కామారెడ్డి జిల్లా క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరచి బహుమతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఖో ఖో, కబడ్డీ, వాలీబాల్ రివెంట్లలో విజేతలకు మెడల్స్, ప్రశంసా పత్రాలు అందజేశారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, క్రమశిక్షణ అంకిత భావం కలిగి ఉంటే క్రీడల్లో రాణిస్తారని తెలిపారు. జిల్లా స్థాయిలో రాణించిన క్రీడాకారులు అదే స్పూర్తితో రాష్ట్ర స్థాయిలో రాణించాలని తెలిపారు. ఓడిన వారు క్రుంగిపోకుండా మరోమారు క్రీడల్లో పాల్గొని సత్తా చాటాలని అన్నారు. విద్యార్థులు చిన్ననాటి నుండే గ్రంథాలయాల్లో చదవాలని సూచించారు. సెల్ ఫోన్ ల బారిన పడకూడదని తెలిపారు. మున్సిపల్ చైర్ పర్సన్ ఇందు ప్రియ మాట్లాడుతూ, హార్డ్ వర్క్ చేయడం ద్వారా రాష్ట్ర స్థాయి పోటీల్లో అవకాశం వచ్చిందని, మరింత కృషిచేసి రాష్ట్ర స్థాయిలో విజేతలుగా నిలవాలని అన్నారు. అనంతరం విజేతలకు మెడల్స్, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి జగన్నాథ్, అథ్లెటిక్ జనరల్ సెక్రటరీ హరిలాల్, పలు పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లు, పి.ఈ.టీ.లు, వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యను అందించాలి డిఈఓ: సోమశేఖర్ శర్మ

## కస్తూర్బా విద్యార్థులకు జిల్లా పరిషత్ ఉపాధ్యాయులతో స్పెషల్ క్లాస్లు

## విద్యార్థులకు బోధిస్తున్న అంశాలపై ఆరా

## కస్తూర్బా పాటశాలలోని వంటశాల, స్టోర్ గది సందర్శన



ముదిగొండ నీలగిరి వార్త డిసెంబర్ 21

విద్యార్థుల విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి, నాణ్యమైన విద్యా బోధన చేయాలని జిల్లా విద్యాధికారి సోమ శేఖర్ శర్మ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని న్యూ లక్ష్మీపురం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం మరియు జెడ్పి. హెచ్.ఎస్ ఉన్నత పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు, పరిసరాలు, విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం, తయారీ విధానమును స్టోర్ రూమ్ లను పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనము మెనూ ప్రకారం అందించాలని పేర్కొన్నారు.విద్యార్థినులతో ముఖాముఖి మాట్లాడి విద్యార్థులకు బోదిస్తున్న అంశాలపై ఆరా తీశారు.ప్రత్యేకంగా 9వ,పదవ తరగతి విద్యార్థులకు బోధన చేశారు అలాగే పాటశాల ఆవరణలోని టాయిలెట్లను, పరిసరాలను స్వయంగా పరిశీలించి ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచే విధంగా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం సమగ్ర శిక్షా సమ్మెలో కస్తూర్బా పాఠశాల టీచర్లు ఉన్నందున కస్తూర్బా విద్యార్థినులు క్లాస్లు మిస్స్ అవ్వకుండా మండల విద్యాధికారి రమణయ్య, న్యూ లక్ష్మీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ మైత్రి, ఉపాధ్యాయులతో కలిసి సమావేశం ఏర్పాటు చేసి కస్తూర్బాలోని విద్యార్థినులకు సబ్జెక్టుల వారీగా బోధన చేయాలని న్యూ లక్ష్మీపురం జిల్లా పరిషత్ ఉపాధ్యాయులను ఆదేశించారు. వారి వెంట మండల విద్యాధికారి రమణయ్య తదితరులు ఉన్నారు.



# బాధిత కుటుంబాలను పరామర్శించిన జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్

## మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ నియోజకవర్గంలోని కథలాపూర్ మండల మాజీ ఎంపీపీ జువ్వాజి రేవతి భర్త జువ్వాజి గణేష్ ఇటీవలే అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ న్యాల కొండ అరుణా రాఘవరెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజన్న సిరిసిల్ల డీఎంఅండ్ హెచ్ఓగా రజిత బాధ్యతల స్వీకరణ

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



రాజన్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా డాక్టర్ రజితను ప్రభుత్వం నియమించారు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎఫ్ఏసీగా ఉన్న డాక్టర్ వసంత రావు స్థానంలో డాక్టర్ రజిత ఈ మేరకు శనివారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆమె జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝాను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

# మద్యం సిట్టింగ్ హెూటల్ పై పోలీసుల దాడి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

కామారెడ్డి పట్టణంలో అనుమతులు లేకుండా మద్యం సిట్టింగ్ నిర్వహిస్తున్న ఓ హెూటల్ పై ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించి కేసు నమోదు చేశారు. పట్టణంలోని విజయ దుర్గ భవాని హెూటల్ లో మద్యం సిట్టింగ్ నిర్వహిస్తున్నారనే సమాచారం మేరకు దాడి చేసి మద్యం స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ ఎస్సై విక్రమ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా ఎక్కడైనా ఈవెంట్స్ నిర్వహించినప్పుడు ఎక్సైజ్ శాఖ అనుమతి తీసుకోవాలన్నారు. ఈవెంట్లలో, హెూటళ్లలో అనుమతి లేకుండా మద్యం సేవిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# అరవింద పబ్లిక్ స్కూల్లో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ప్రపంచ ప్రసిద్ధిగాంచిన గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ 137వ జయంతిని పురస్కరించుకొని నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేటలో గల అరవింద పబ్లిక్ స్కూల్ లో ప్రిన్సిపాల్ పంచకం రమాదేవి ఆధ్వర్యంలో శనివారం ముందస్తుగా జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన కరస్పాండెంట్ పంచకం నర్సయ్య విద్యార్థులు తయారు చేసిన గణిత ఎగ్జిబిట్స్ ను ఉపాధ్యాయ బృందంతో కలిసి పరిశీలించారు. వారు తయారు చేసిన ఎగ్జిబిట్స్ గురించి విద్యార్థులు వారి అభిప్రాయాలను, అవి పనిచేసే విధానాన్ని చాలా చక్కగా వివరించారు. అనంతరం జరిగిన సమావేశంలో పంచకం నర్సయ్య మాట్లాడుతూ గణిత శాస్త్రంలో శ్రీనివాస రామానుజన్ సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం ఆయన పుట్టిన రోజు డిసెంబర్ 22 ను జాతీయ గణిత దినోత్సవంగా ప్రకటించిందని తెలిపారు. చిన్నతనంలోనే రామానుజన్ గణిత శాస్త్రంలో త్రికోణమితి, సమీకరణాలు, సర్వ సమీకరణాలు, ఇన్ఫినిటీస్, ఆల్జీబ్రా, జామెట్రీ లాంటి క్లిష్టమైన గణిత సూత్రాలను అవలీలగా, సులభమైన రీతిలో తెలిపి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు దక్కించుకున్న మేధావి అని అన్నారు. విద్యార్థులు గణిత మెలుకువలను తెలుసుకొని గణిత శాస్త్రంలో పట్టు సాధించాలని సూచించారు. ఎగ్జిబిట్స్ తయారుచేసిన విద్యార్థులను, వారిని ప్రోత్సహించిన గణిత ఉపాధ్యాయురాలు కె దివ్యశ్రీని ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాల్లు ఎ నర్మద, కె దివ్య శ్రీ, యాస్మీన్, కె రజిత, ఎ సుష్మిత, సిమ్రాన్, స్పందన, జె స్వప్న, ఆఫ్రీన్, విద్యార్థినీ విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో వీరబాల దివాస్



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఐసిడిఎస్ వరంగల్ ప్రాజెక్టు ఉర్సు సెక్టార్ సూపర్వైజర్ శ్రీమతి బత్తిని రమాదేవి అధ్యక్షతన 32 డివిజన్ ఎస్ ఆర్ ఆర్ తోట టు బీరన్న కుంట అంగన్వాడి కేంద్రం నందు వీర బాల దివాస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంగన్వాడి కేంద్ర పర్యవేక్షణ చైర్ పర్సన్ అయిన కార్పొరేటర్ పల్లం పద్మ పాల్గొని అంగన్వాడీ కేంద్రానికి మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లల్ని తప్పకుండా అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని అంగన్వాడి కేంద్రంలో ఆటపాటలతో విద్య నేర్పించడం మరియు పిల్లలకి పౌష్టికాహారం ,స్నాక్స్, గుడ్లు అందించి వారి ఆరోగ్యానికి మానసిక శారీరక అభివృద్ధికి అంగన్వాడి కేంద్రాలు తోడ్పడుతున్నాయని తెలిపారు.సూపర్వైజర్ బత్తిని రమాదేవి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలో ఆట,పాట ,కథలు, సంభాషణ, మంచి అలవాట్లు ,సృజనాత్మకత, బడికి సంసిద్ధత, సైన్స్ అనుభవాలు మొదలగున్నవి కార్యక్రమాలు నిపుణులు సూచించబడిన ప్రీస్కూల్ కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతుంది అని అంగన్వాడీ టీచర్లు తప్పకుండా ప్రీస్కూల్ సిలబస్ ప్రకారము సమయపాలన పాటిస్తూ నిర్వహించాలని , ప్రీ స్కూల్ నిర్వహణ ఒక ఉద్యమంలా చేపట్టాలని అంగన్వాడి టీచర్లకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కేంద్ర పర్యవేక్షణ కమిటీ సభ్యులు అశ్విని ,శైలజ, అస్మ ,సౌజన్య, ఉష అంగన్వాడి టీచర్లు విజయలక్ష్మి, సరిత ఆయా పద్మ, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కమిటీలు రద్దు కోరుతూ కలెక్టర్ కార్యాలయం ఎదుట మహాధర్నా

**ఆదివాసీ హక్కుల పోరాట సమితి**

ఇల్లందు నీరగిరి వార్త ప్రతినిధి

ఏజెన్సీ ప్రాంతాలలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇందిరమ్మ గ్రామం కమిటీలు రాజ్యాంగములో పొందు పరచిన చట్టాలకు విరుదంగా ఉన్నాయి అని, పిసా గ్రామ సభల ద్వారా ఇందిరమ్మ ఇల్ల లబ్ది దారుల ఏ%శీ%పీక చెయ్యాలియని తుడుందెబ్బ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది,రాష్ట్రంలో కాంగ్రేస్ ప్రభుత్వంజారీ చేసిన ఇందిరమ్మ ఇల్లుల ఎంపిక ప్రక్రియ సరైన పద్ధతి కాదని, ఏజెన్సీ ప్రాంతములో పిసా గ్రామసభలకే ఉంది అని, గత ప్రభుత్వం చేసిన తప్పులను కాంగ్రేస్ ప్రభుత్వం కూడా యధావిధిగా పాటిస్తూ ఏమాత్రం ఏజెన్సీ చట్టాలను పట్టించికోకుండా, చట్టాలకు విరుద్ధ%శీ%గా పని చేయటంను తుడుందెబ్బ తీవ్రంగా ఖండస్తుంది అన్నారు, ఈ విసయం పై జిల్లాల కలక్టర్ ల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకవెళ్లడం కోసం ఈ నెల 30న భద్రాద్రి జిల్లా కార్యాలయం ఎదుట మహాధర్నా, జనవరి 6న ఖమ్మం జిల్లా కార్యాలయం ఎదుట ధర్నా చేసేందుకు తీర్మానం చేశారు ఇందిరమ్మ ఇల్లులు ఆదివాసీ నిరుపేద కుటుంబాలకు ఇవ్వాలని, గత ప్రభుత్వం డబుల్ ఇల్ల పేరుతో పూర్తిగా టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు పంపిణీ చేచిందని అదే తప్పు ఈ రాష్ట్ర ప్రభుత్వం చేయకుండా ఇందిరమ్మ ఎంపిక పిసా గ్రామ సబల ద్వారానే జరగాలని ప్రభుత్వని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కో కన్వీనర్స్ కోడెం వెంకటేశ్వర్లు, ముక్తిరాజు, పోడెం రామమూర్తి భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి మోకాల, సతీష్ కుమార్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు బొర్ర స్వామి, ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు తాటి రామారావు,, ఇల్లందు మండల అధ్యక్షులు, గుమ్మడి రాంకుమార్, సింగరేణి మండల అధ్యక్షులు, పులసం భద్రం మూతి కోటేష్ పొడుగు హరీష్, ఈసాల వెంకటేశ్వర్లు పొడుగు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఏసుక్రీస్తు బోధనలు అనుసరణీయం

**నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి**

**స్టాఫ్ రిపోర్టర్ వరంగల్**

**మునిసిపల్ ఎంప్లాయీస్ జేఏసీ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఏసుక్రీస్తు బోధనలు అనుసరణీయం అని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అభిప్రాయపడ్డారు.శనివారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్లో మున్సిపల్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో జే ఏ సి కోశాధికారి స్వర్జన్ రాజు అధ్యక్షతన ఏర్పాటుచేసిన ప్రీ క్రిస్మస్ వేడుకలకు కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే తో కలిసి మేయర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని బల్దియా పరిధి లో 66 డివిజన్ లలో గల చర్చ్ లకు లైటింగ్ శానిటేషన్ సౌకర్యాల కల్పనతో పాటు కనీస మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని దసరా రంజాన్ పండుగలకు కూడా కార్పొరేషన్ తరపు నుండి ఇది తరహాలో ఏర్పాటు చేయడం జరుగుతుందని క్రిస్మస్ పండుగ ను ప్రపంచవ్యాప్తంగా అంగరంగ వైభవంగా జరుపుకోవడం జరుగుతుందని కార్పొరేషన్ లోని అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి ఇటీవల ముఖ్యమంత్రి నగర పర్యటనను విజయవంతం చేశారని ఇందుకోసం కృషి చేసిన కమిషనర్ అధికారులను మేయర్ ప్రత్యేకంగా అభినందించారు.

కమిషనర్ మాట్లాడుతూ క్రిస్మస్ పండగ ప్రజలందరి జీవితాల్లో విజయాలు తీసుకురావాలని క్రిస్మస్ వేడుకలలో అధికారులు సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాల్సిన అవసరం ఉందని పండగ సందర్భం గా ఉద్యోగులకు కమిషనర్ శుభాకాంక్షలు తెలియజేశారు.క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కేక్ ను కమిషనర్ మేయర్ సంయుక్తంగా కట్ చేశారు.ఈ సందర్భం గా దైవ సందేశకులు డా. కే.కురియన్ ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షులు బొట్ల రమేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజారపు భాస్కర్ ఎస్ఈ ప్రవీణ్ చంద్ర డిఎఫ్ఓ శంకర్ లింగం పిఆర్ఓ ఆయూబ్ అలీ ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి ఎంహెచ్ఓ డా. రాజేష్ డ్రైవర్ల సంఘం అధ్యక్షులు మేకల దేవేంద్ర ప్రసాద్ ప్రధాన కార్యదర్శి నాగుల శ్రీకాంత్ ప్రధాన కార్యదర్శి వరికాల ఆదాం బొక్క ఎలియ తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ మార్ట్‌ను వైభవంగా ప్రారంభించిన ఎమ్మెల్యే



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



బల్దియా పరిధి 50 వ డివిజన్ లో నూతనంగా ఏర్పాటు చేసిన నేషనల్ మార్ట్ ను స్థానిక వరంగల్ (పశ్చిమ) శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన నగర మేయర్ గుండు సుధారాణి ఉన్నారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు సౌకర్యార్థము అన్ని ఒకే చోట దొరికేలా ఏర్పాటు చేయడం మంచి పరిణామం అని రేట్లు కూడా సామాన్యుల అందుబాటులో ఉన్నాయని ఈ మార్టును ప్రజలందరూ ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్ స్థానిక డివిజన్ కార్పొరేటర్ నెక్కొండ కవిత కిషన్ నేషనల్ మార్ట్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా సీఎం కప్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తోంది

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య తెలిపారు.జనగామ జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి సీఎం కప్ – 2024 ముగింపు మరియు బహుమతుల ప్రధానోత్సవం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తో కలిసి ఎంపి డా. కడియం కావ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సం దర్భంగా కలెక్టర్ తో కలిసి సీఎం కప్ 2024 జిల్లా స్థాయి పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అం దజేశారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ రానున్న రోజులలో తెలంగాణ రాష్ట్రాన్ని స్పోర్ట్స్ హాబ్ గా తీర్చిదిద్ద డానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని తెలిపారు. విద్యార్థులు, యువత సోషల్ మీడియా, ఇతర వ్యాసనాలకు బానిసలు కాకుండా క్రీడాలను అలవాటు చేసుకోవాలని సూచించారు. ప్రయ త్నించి ఓడిపోవచ్చు కానీ... ప్రయత్నించకుండా ఓడిపో కూడదని అన్నారు. చదువుతో పాటు క్రీడలు కూడా ముఖ్యమేనని అప్పుడే మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉంటామని తెలిపారు. ముఖ్యంగా బాలికలు క్రీడాలలో రాణించాలంటే మంచి న్యూట్రిషన్ ఫుడ్ తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం చాలా మంది మానసిక రుగ్మతలతో బాధపడుతున్నారని కావున ప్రతీ ఒక్కరూ మానసిక ఆరోగ్యంపై దృష్టి సారించాలని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్ద పీట వేస్తోందని అందులో భాగంగానే యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ప్రారంభించిందని తెలిపారు. రానున్న రోజులలో ఏసియా గేమ్స్, ఒలంపిక్స్ పోటీలలో అత్యధిక పథకాలు సాధించేందుకు గ్రామ స్థాయిలో ఉత్తమ క్రీడాకారులను గుర్తించి వారికీ అన్ని రకాల వసతులు కల్పించి శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. పిల్లలందరికి చదువుతో పాటు క్రీడలు కూడా జీవితంలో భాగస్వామ్యం కావాలని ఇందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సాహించాలని తెలిపారు. ఇప్పుడు జిల్లా స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో రాష్ట్ర స్థాయిలో గెలుపొందిన వారు జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అవుతారని అన్నారు. విద్యార్థులు, క్రీడాకారులు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని క్రీడాలలో రాణించి రాష్ట్రానికి, దేశానికి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా ప్రతినిధులు, స్పోర్ట్స్ అథారిటీ అధికారులు, ఉపాధ్యాయులు, క్రీడాకారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి సీఎం కప్ పోటీల్లోఉత్తమ ప్రతిభ కనబర్చాలి



**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

ముఖ్యమంత్రి కప్ 2024 రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయిన క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరచి బహు మతులు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా పేర్కొన్నారు. శనివారం వరంగల్ ఓ సిటీ స్టేడియంలో జరిగిన సీఎం కప్ జిల్లా స్థాయి క్రీడా పోటీల ముగింపు కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు మెడల్స్ , ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ సీఎం కప్ 2024 సందర్భంగా నిర్వహించిన క్రీడల్లో విజేతలకు శు భాకాంక్షలు తెలిపారు. ఈ నెల 7, 8 తేదీల్లో గ్రామ పంచాయతీ, 10 నుండి 12 తేదీల్లో మండల, మున్సిపల్ స్థాయిల్లో, 17 నుండి 21 వరకు జిల్లా స్థాయిల్లో క్రీడలు నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు. 6000 మంది క్రీడాకారులు గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో 31 ఈవెంట్లలో పాల్గొని, జిల్లా స్థాయిలో గెపుపొందిన క్రీడా కారులు రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొననున్నారని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీల్లో జిల్లా స్థాయిలో వరంగల్ జిల్లా నుండి గెలుపొందిన క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరచి జిల్లాకు అధిక బహుమతులు సాధించాలని ఆకాంక్షించారు.ఈ నెల 27న రాష్ట్ర స్థాయి ఖో ఖో వరం గల్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామ స్థాయి నుండి ప్రపంచ స్థాయికి ఎదగాలనే లక్ష్యంతో సీఎం కప్ నిర్వహి స్తున్నట్లు, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఖో ఖో క్రీడలో పాల్గొనే క్రీడాకారుల ప్రదర్శనను ప్రతి సంవత్సరం అసెస్మెంట్ చేస్తారని, స్టాండర్డ్స్ కు తగ్గట్టుగా ప్రతిభా కనబరచి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలన్నారు.అదనపు కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ... క్రమశిక్షణ, అంకిత భావం కలిగి ఉంటే క్రీడల్లో రాణిస్తారని తెలిపారు. జిల్లా స్థాయిలో రాణించిన క్రీడాకారులు అదే స్ఫూర్తితో రాష్ట్ర స్థాయిలో రాణించాలని తెలిపారు. ఓడిన వారు నిరుత్సాహ పడకుండా మరోసారి క్రీడల్లో పాల్గొని సత్తా చాటాలన్నారు. ఖో ఖో కబడ్డీ వాలీబాల్ ఫుట్బాల్ హ్యాండ్ బాల్ నెట్ బాల్ బేస్ బాల్ బాస్కెట్బాల్ తదితర క్రీడాంశాలలో జిల్లా స్థాయిలో మహిళా పురుషుల విభాగాలలో గెలుపొందిన క్రీడాకా రులకు కలెక్టర్ బహుమతులు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, జిల్లా యువజన క్రీడల అధికారి సత్యవాణి, జిల్లా అధికారులు, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ సెక్రటరీ కైలాస్ యాదవ్ జిల్లా అధ్యక్షులు వెంకటరమణ కార్యదర్శి ధనరాజ్ పుశు , పీఈటీలు, కోచ్ లు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.అథ్లెటిక్ జనరల్ సెక్రటరీ హరిలాల్, పలు పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లు, పి.ఈ.టీ.లు, వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు



**విద్యార్థులచే గణిత ప్రదర్శన**

భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

గణిత పితామహుడు శ్రీనివాస రామానుజం జయంతి సందర్భంగా స్థానిక లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఘనంగా గణిత దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ మేరకు లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థల విద్యార్థిని,విద్యార్థులు నిర్వహించిన గణిత ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల డైరెక్టర్లు మాగంటి ప్రసాద్ బాబు, రమేష్ బాబు లు మాట్లాడుతూ బ్రిటిష్ కాలంలో భారతదేశానికి చెందిన గణిత శాస్త్రవేత్త అని గుర్తు చేశారు. 20 శతాబ్దంలోని గణిత పితామహులలో శ్రీనివాస రామానుజం ఒకరు అని అన్నారు. అటువంటి గణిత మేధావి జయంతి సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన గణిత ప్రదర్శన ఎంతో ఉపయోగకరమని స్పష్టం చేశారు. మహనీయుల జయంతుల సందర్భంగా విద్యార్థులతో కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసే అవకాశం ఉంటుందని అన్నారు. హిట్లర్ విద్యాసంస్థలలో మొదటినుండి మేధావుల ప్రముఖుల జయంతులు వర్ధంతిల సందర్భంగా వ్యాసరచన పోటీలు క్రీడా పోటీలు సాంస్కృతిక కళా పోటీలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని తద్వారా విద్యార్థులలో భయాందోళనలు స్టేజి ఫియర్ వంటి మానిక సమస్యలు పరిష్కారమయ్యే అవకాశం ఉంటుందని వారి సందర్భంగా స్పష్టం చేశారు. విద్యార్థిని విద్యార్థులు నిర్వహించిన ఈ గణిత ప్రదర్శనను నన్నపనేని మోహన్ హై స్కూల్ గణిత ఉపాధ్యాయులు శ్రీనివాస్ ప్రారంభించగా ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సిహెచ్ బాబురావు, విద్యాసంస్థల కో డైరెక్టర్ మాగంటి సాయి సూర్య తో పాటు ఉపాధ్యాయ ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## తొలి ధ్యాన దినోత్సవాన్ని నిర్వహించుకున్న వరంగల్ పోలీసులు





వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

డిసెంబర్ 21 ప్రపంచ ధ్యాన దినోత్సవంగా ఐక్యరాజ్యసమితి ప్రకటించడంతో రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు పోలీస్ అధికారులు వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో తొలి ధ్యాన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధికారులు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. నిత్య ధ్యానం చేయడం ద్వారా మానసిక ప్రశాంతత పొందవచ్చని ఏసీపీ నాగయ్య తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆర్.ఐ శ్రీధర్, మెడిటేషన్ ట్రైనర్ సునీత తో పాటు ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ నమూనా గృహానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే తెల్లం

**పాల్గొన్న సంబధిత అధికారులు, నాయకులు, పార్టీ శ్రేణులు**



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

రాష్ట్రవ్యాప్తంగా ప్రజాప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టబోతున్న ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ ప్రక్రియలో భాగంగా శనివారం దుమ్ముగూడెం మండల కేంద్రంలో ఓ నూతన ఇందిరమ్మ మోడల్ ఇల్లు నిర్మాణానికి స్థానిక సంబధిత అధికారులు మరియు ప్రజాప్రతినిధుల సమన్వయంతో భూమిపూజ చేసి నిర్మాణ శంకుస్థాపనకు శ్రీకారంచుట్టిన భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు తెల్లం వెంకటరావు ఈ కార్యక్రమంలో భద్రాచలం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ, హౌసింగ్ డి.ఈ, ఏ ఈ, తహసీల్దార్ మామిడి అశోక్ కుమార్, సిఐ అశోక్, ఆర్ ఐ ఇతర రెవెన్యూ సిబ్బంది, మండల కాంగ్రెస్ అధ్యక్షులు లంకా అబ్బులు సత్యాలు,తోట రమేష్, సోడి తిరుపతి రావు, కోడి చంటి, నరేంద్ర, బొల్లి శేఖర్, శ్రీకాంత్, శేఖర్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి.

**నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి.**

**ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, శానిటేషన్ విభాగాల అధికారులతో సమీక్షించిన మేయర్.**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు.
శనివార మేయర్ ఛాంబర్స్ లో ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, శానిటేషన్ విభాగాల అధికారులతో ఆయా విభాగాల లక్ష్యాల ప్రగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా మేయర్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కరణ పురోగతిని సమీక్షిస్తూ 70 వేల పైచిలుకు దరఖాస్తులలో 12వేల దరఖాస్తులు మాత్రమే పరిశీలించడం జరిగిందని,
రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారుల సమన్వయ లోపం వల్ల అనుకున్నంత స్థాయిలో దరఖాస్తుల పరిష్కరణ జరగడం లేదని, టౌన్ ప్లానింగ్ అధికారులను సమన్వయం చేసుకుంటూ దరఖాస్తుల పరిష్కారం వేగవంతంగా చేపట్టే విధంగా తగు ఆదేశాలు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ ను రిక్వెస్ట్ చేయాలని సిటీ ప్లానర్ను ఆదేశించారు.
అదేవిధంగా హెల్ప్ డెస్క్ వద్ద ప్రతిరోజు వచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి అధికారులకు తెలియజేయు విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.
బల్దియా ఆధ్వర్యంలో పలు పథకాల కింద కొనసాగుతున్న చేపట్టబోయే పనుల వివరాలను గురించి సమీక్షించి కొనసాగుతున్న పనులను వేగవంతంగా పూర్తి చేయడంతో పాటు ఇంకను ప్రారంభం కాని పనులను తక్షణమే చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.గ్రేటర్ వరంగల్ వ్యాప్తంగా అన్ని డివిజన్లలో పారిశుద్ధ్య నిర్వహణ పక్కాగా జరగాలని, మురికి కాల్వలలో పూడికలను చెత్తను తొలగించడంతోపాటు ప్రతిరోజు స్వచ్ఛ ఆటోల ద్వారా తడి పొడి చెత్త సేకరించేలా పారిశుద్ధ్య అధికారులు పర్యవేక్షించాలన్నారు.
ఈ సమీక్షలో ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, ఇంచార్జ్ సిపి రవీందర్ రాడ్కర్, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, ఈ ఈలు శ్రీనివాస్ మహేందర్, ఐటీ మేనేజర్ రమేష్, డి ఈ లు ఏసీపీలు ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు వికలాంగులకు దుప్పట్ల పంపిణీ



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

స్థానిక పరివర్తన యశోద ఫౌండేషన్ సేవాసమితి కార్యాలయంలో శనివారం వికలాంగులకు, వృద్ధులకు కారు స్టాండ్ అధ్యక్షులు భాష్యం వెంకట రమణయ్య, మానవ హక్కుల జిల్లా కార్యదర్శి కిష్ట శ్రీనివాసరావు వాల్మీకి చేయూతతో దుప్పట్ల పంపిణీ చేశారు ఈ కార్యక్రమానికి ఉద్యమ నాయకులు అలవాల రాజాపెరియార్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ప్రముఖ హేతువాది డాక్టర్ భానుప్రసాద్, సామాజిక ఉద్యమ నాయకులు ఈటె రాజేశ్వరరావులు పాల్గొని మాట్లాడుతూ భద్రాచలంలో పరివర్తన యశోద ఫౌండేషన్ సేవాసమితి వికలాంగులకు, వృద్ధులకు, మానవత్వంతో చేయూతనివ్వడం అభినందనీయం అని అన్నారు. డబ్బు అందరి దగ్గర ఉన్న సేవ గుణం కొందరికే ఉంటుందని రుజువు చేస్తున్న సంస్థ పరివర్తన యశోద ఫౌండేషన్ సేవా సమితి అని ప్రశంశించారు . భద్రాచలం పట్టణంలో ఉన్న మానవతావాదులు ముందుకొస్తే మరెన్నో కార్యక్రమాలు చేసేందుకు ఆస్కారం ఉంటుందని, వికలాంగులు వృద్ధులు పేదలు ప్రభుత్వాలు ఇచ్చే పెన్షన్ సరిపోక అనేక కష్టాలు పడుతున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణస్వామి, పరివర్తన యశోద ఫౌండేషన్ సేవాసమితి అధ్యక్షులు కొమ్మ గిరి వెంకటేశ్వర్లు, సభ్యులు అప్పన దాసుబాబు, ఆళ్ల సత్యనారాయణ, బర్ల జాన్ కుమార్, ఉంగుటూరు వీరరాఘవులు, మర్మ చిట్టిబాబు, వికలాంగులు వృద్ధులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామచంద్ర స్వామి వారి తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనం సకాలంలో పూర్తి చేయాలి

### ఆర్డీవో దామోదర్ రావు

భద్రాచలం టౌన్ నీలగిరి వార్త :

భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో శనివారం జరిగిన ముక్కోటి ఏకాదశి మహోత్సవాలు నిర్వహణపై డివిజన్ స్థాయి అధికారులతో ఆర్ డి ఓ దామోదర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం నిర్దేశించిన పనులను ఎలాంటి లోటుపాట్లు లేకుండా జనవరి 6 నాటికి పూర్తి చేయాలని అన్నారు. ముక్కోటి మహోత్సవ పర్యవేక్షణ, బందోబస్తు ఏర్పాట్లు ఆర్డీవో పోలీస్ శాఖ సమన్వయంతో చేపట్టాలని లాడ్జి, హోటల్ యజమానులతో సమావేశం నిర్వహించి ధరలు నిర్ణయించామని తెలిపారు.

ఆలయ పరిసరాల్లో సీసీటీవీ లు ఏర్పాటుకు సంబంధించిన పనులు ప్రారంభించాలని, భద్రాచలం, దుమ్ముగూడెం లోని దేవాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని సూచించారు. భక్తులు మహోత్సవాలు వీక్షణకు ఎల్ఈడి స్క్రీన్స్ ఏర్పాటు చేయాలని, హంస వాహనం తనిఖీ చేసి ధృవీకరణ నివేదిక సమర్పించాలని ఇరిగేషన్ ఈ ఈ ని ఆదేశించారు. హంస వాహనంలోకి పరిమిత సంఖ్యలో మాత్రమే అధికారులను అనుమతించాలన్నారు. భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా పటిష్ట బారికేడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భద్రాచలం పట్టణంలో మరియు పర్ణశాలలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాల నిర్వాణ ఎంపీడీవో, తహసిల్దార్ చూసుకోవాలని, దుమ్ముగూడెంలో ప్రత్యేక టీములను ఏర్పాటు చేసి పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టే విధంగా సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలని, ప్రతి సెక్టార్‌కు ఏర్పాట్ల పర్యవేక్షణకు జిల్లా అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని అన్నారు. భక్తులకు సురక్షిత మంచినీరు సరఫరా అయ్యే విధంగా డిఇ డబ్ల్యు ఎస్, పబ్లిక్ హెల్త్ శాఖ వారు చూసుకోవాలని, భక్తులకు బస్సులు, రైల్వే సమయాలను, అలాగే



జిల్లాలోని ప్రముఖ దర్శనీయ స్థలాలను, ఎవరైనా భక్తులు తప్పిపోతే తెలియజేసే విధంగా సమాచార కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఐ ఎన్ డి పి ఆర్ శాఖ వారికి ఆదేశించారు. ఆర్టీసీ తరపున వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు సరిపడా బస్సులు ఏర్పాటు చేయాలని, వైద్య ఆరోగ్యశాఖ తరపున పర్ణశాల మరియు భద్రాచలంలో మొబైల్ టీమ్లు పర్యవేక్షణతో పాటు అంబులెన్సులు ఏరియా ఆసుపత్రిలో పది బెడ్లు సరిపడా మందులు అందుబాటులో ఉంచుకోవాలని డి ఎం హెచ్ ఓ కు ఆదేశించారు. ఎవరైనా భక్తులు గుండెపోటుకు గురైతే సిపిఆర్ ద్వారా శ్వాస అందించడానికి పోలీస్ మరియు గ్రామపంచాయతీ సిబ్బందికి ఈ నెల 27న ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని డిఎంహెచ్ఓకు ఆదేశించారు. భక్తుల వాహనాలను పార్కింగ్ చేయడానికి ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాలకు సైనేజ్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని చెప్పారు.

తెప్పోత్సవం వైకుంఠ ఏకాదశి కార్యక్రమాలతో పాటు ఈసారి భద్రాచలం పర్యాటక కేంద్రం అభివృద్ధి పరుచుటకు గాను రాష్ట్రస్థాయి కళాకారులచే భద్రాచలం ప్రాముఖ్యత తెలిపే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు మరియు గిరిజన సాంప్రదాయ వంటకాలు, వస్తువులు ప్రతిబింబించే విధంగా స్టాల్స్



ఏర్పాటు చేయడానికి జిల్లా కలెక్టర్ మరియు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నందున భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడవలసిన బాధ్యత అధికారులపై ఉన్నందున ఘనంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. భద్రాచలం ప్రాముఖ్యతను తెలిపే విధంగా ఇప్పటికే గోడపత్రికలను పంపిణీ చేయడం జరిగిందని, దానికి అనుగుణంగా భక్తులు అధిక సంఖ్యలో రావచ్చని, భద్రాచలాన్ని పర్యాటక రంగంగా అభివృద్ధి పరుచుటకు గాను గిరిజన మ్యూజియం మరియు దుమ్ముగూడెంలోని బొజ్జగుప్ప, నారాయణపేట గ్రామాన్ని పర్యాటకులు సందర్శించి గిరిజనుల యొక్క సాంప్రదాయం కట్టడాలు, పర్యాటకులు ఆహ్లాదకరంగా గడపడానికి వివిధ రకాల సాంప్రదాయమైన ఇండ్లు, అదేవిధంగా కిన్నెరసాని లో పుట్టి ప్రయాణం మరియు కాటేజీల నిర్మాణం పనులు జరుగుతున్నందున అందరం సమన్వయంతో కలిసి పని చేసి భక్తులు పర్యాటక స్థలాలకు వెళ్లే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఏఎస్పి రవీందర్ రెడ్డి, దేవస్థానం ఈవో రమాదేవి, వివిధ శాఖల డివిజన్ అధికారులు, తహసిల్దారులు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## హ్యూమానిటీ వాక్‌లో పాల్గొన్న దరిపల్లి(డేర్), వాణి విద్యార్థులు




ఖమ్మం, నీలగిరి వార్త డిసెంబర్ 21:

ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా ఆధ్యాత్మిక విశ్వ గురువు సైంటిఫిక్ సెయింట్ శ్రీశ్రీశ్రీ గురు విశ్వ స్ఫూర్తి దివ్య ఆశీస్సులతో నిర్వహించిన హ్యూమానిటీ వాక్ లో దరిపల్లి విద్యాసంస్థలలో భాగమైన దరిపల్లి అనంత రాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, డేర్ పాలిటెక్నిక్ కళాశాల, వాణి ఐటిఐ కళాశాల స్టాఫ్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా యోగా యొక్క ఆవశ్యకత గురించి ఖమ్మం ప్రజలకు జేఎన్టీయూహెచ్ నేషనల్ సర్వీస్ స్కీమ్ ఎన్ఎస్ఎస్ యూనిట్ ద్వారా అవగాహన కల్పించారు. హ్యూమానిటీ వాక్ ఆర్టీఏ ఆఫీస్ నుంచి ఖమ్మం నగర కార్పొరేషన్, ఉపేంద్రయ్య నగర్, ఎస్ ఆర్ ఎన్ బి జి ఎన్ ఆర్ కళాశాల వరకు స్వచ్ఛందంగా నడిచి యోగ యొక్క ఆవశ్యకతను అందరికీ తెలియజేసినారు. ఈ సందర్భంగా కళాశాల అధినేత డాక్టర్ దరిపల్లి కిరణ్ మాట్లాడుతూ దరిపల్లి అనంతరాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ ఎన్ఎస్ఎస్ యూనిట్ ద్వారా ఇలాంటి అవగాహన కార్యక్రమం నిజంగా శుభ పరిణామం అని, ఇంటి నుంచే ప్రతి ఒక్కరు యోగా సాధన చేసే విధంగా అందరికీ అవకాశం కలగజేసుకొని తద్వారా మంచిని అలవర్చుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్, కానుగల రాధాకృష్ణ, రిటైర్డ్ మెడికల్ ఆఫీసర్ ప్రభాకర్ రావు, రామారావు, కళాశాల అకాడమిక్ ఇంచార్జ్ డాక్టర్ శిరీష, ఎన్సిసి కోఆర్డినేటర్ రవి, ఎన్ఎస్ఎస్ మరియు యుబిఏ కోఆర్డినేటర్ నవీన్, వివిధ విభాగాల అధిపతులు రవికుమార్, పుల్లయ్య, లక్ష్మణ్, యుగేందర్, త్రివేణి, కళ్యాణ్ మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగాలి

### శ్రీనిధి జూనియర్, డిగ్రీ కళాశాలల చైర్మన్ వై. అనిల్ కుమార్ నెహ్రూ



మధిర, నీలగిరి వార్త:

మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు స్కిల్ శక్తి ని సద్వినియోగం చేసుకోని ఆర్థిక స్వావలంబన సాధించాలని శ్రీనిధి డిగ్రీ కలశాల చైర్మన్ వై.అనిల్ కుమార్ నెహ్రూ అన్నారు శనివారం శ్రీనిధి డిగ్రీ కాలేజ్ లో జరుగుతున్న మహిళా స్కిల్ శక్తి శిక్షణా కార్యక్రమంలో భాగంగా ఈనెల 14, 15, 16వ తేదీలలో జరిగిన శిక్షణలో పాల్గొని శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలందరికీ సర్టిఫికెట్లను వై.అనిల్ కుమార్ నెహ్రూ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మహిళ ఆర్థికంగా తన కాళ్ళ మీద తాను నిలబడాలని ఆకాంక్షించారు. ఇటువంటి కార్యక్రమాలు ఎన్నో రూపొందించి మీ ముందుకు వస్తామని ఎటువంటి రుసుము లేకుండా ప్రతి మహిళలకు శిక్షణ ఇచ్చి వారు ఆర్థికంగా ఎదగడానికి మా విద్యా సంస్థల ద్వారా తగిన సహాయం అందిస్తామన్నారు.స్కిల్ శక్తి ద్వారా మేము అందించిన శిక్షణ మీకు భవిష్యత్తులో మంచిగా ఉపయోగపడాలని శిక్షణ తీసుకున్న ప్రతి మహిళా ఈ రంగంలో పైకి ఎదగాలని ఆకాంక్షించారు.పట్టణ ప్రాంతమే కాకుండా గ్రామీణ ప్రాంతా మహిళలు కూడా ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనిధి జూనియర్ కలశాల ప్రిన్సిపాల్ రమేష్, బ్యూటిషన్ మరియు ఆర్టిస్ట్ ఉష, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



## డ్రగ్స్ నియంత్రణకై ఎఎస్ఆర్ కళాశాల కృషి

### యాంటీ డ్రగ్స్ కమిటీ సభ్యులతో ప్రిన్సిపల్ గోవిందరావు తనిఖీలు

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, డిసెంబర్ 21:

మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే అనర్థాలపై స్థానిక ఏఎస్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల స్పందించి వాటి నివారణకు తన వంతుగా కృషి చేస్తుంది. అందులో భాగంగా శనివారం యాంటీ డ్రగ్స్ కమిటీ సభ్యులు కే భరత్ కుమార్ పి శ్రీనివాసరావు కిరణ్ లతో కలిసి కళాశాల ప్రిన్సిపల్ ఆర్ గోవిందరావు కళాశాల పరిసర ప్రాంతాలలోని పాన్ షాపులు బడ్డీ దుకాణాలలో తనిఖీలు నిర్వహించారు. ఆయా షాపులు యజమానులతో వారు మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగం వలన సమాజం అస్తవ్యస్తమవుతుందని, దీని పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని ఎవరైనా వీటిని విక్రయించినట్లయితే కఠినమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గోవిందరావు మాట్లాడుతూ సమాజంలో ఒక మాఫియా ఈ డ్రగ్స్ ను విద్యార్థులకు అలవాటు చేస్తున్నారని అంతేకాకుండా యువతరాన్ని దీని బారిన పడే విధంగా వారు పావులు కదుపుతున్నారు



అన్నారు. ఆ మాఫియా బారిన పడకుండా డ్రగ్స్ కు దూరంగా ఉండాలని విద్యార్థులకు యువతరానికి సూచించారు. బడ్డీ కుట్లు పాన్ షాప్ లో యజమానులు అప్రమత్తంగా ఉండాలని డ్రగ్స్ కు దూరంగా ఉండాలని ఆయన అన్నారు. ఎవరైనా విక్రయించినట్లయితే కఠినమైన చర్యలు ఉంటాయని కూడా హెచ్చరించారు. ఇలాంటి విషయాలు తెలిసిన వారు ఎవరైనాప్పటికీ పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. మంచి సమాజం నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు భాగస్వాములై డ్రగ్స్ ను నియంత్రించాలని కోరారు.

## ఘనంగా జాతీయ గణిత దినోత్సవం



కే కే అర్ గౌతమ్ పాఠశాలలో...

సత్తుపల్లి నీలగిరి వార్త:

భారతజాతి గర్వించదగ్గ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జన్మదిన సందర్భంగా జాతీయ గణిత దినోత్సవాన్ని స్థానిక కేకే ఆర్ గౌతమ్ పాఠశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు గణితానికి సంబంధించిన సుమారు 450 రకాలైనటువంటి ప్రాజెక్ట్స్ రూపొందించి ప్రదర్శన నిర్వహించారు .దీనిలో గణితంలో ఉన్నటువంటి అనేక రకాల పద్ధతులు మేలుకువలు మరియు టెక్నిక్స్ రూపొందించి ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆహ్వానితులను అలరించారు . ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ఎం ప్రభాకర్ రెడ్డి, ప్రిన్సిపల్ ఎస్ కిరణ్ కుమార్ లు మాట్లాడుతూ విద్యార్థులు గణిత సబ్జెక్టులో పట్టు సాధిస్తే నే మిగతా అన్ని సబ్జెక్టుల మీద పట్టు సాధించవచ్చని తెలియజేశారు .

ఈ కార్యక్రమంలో విద్యార్థులు అందరూ ఎంతో ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారు.

## నీటిపారుదల శాఖ సర్కిల్ ఆఫీస్లో సెమీ క్రిస్మస్ సంబరాలు

భద్రాచలం టౌన్ నీలగిరి వార్త:

స్థానిక నీటిపారుదల శాఖ సర్కిల్ ఆఫీస్లో సెమీ క్రిస్టమస్ సంబరాలను శనివారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా నీటిపారుదల శాఖ జిల్లా కార్యదర్శి శ్యామల శ్రీనివాస్, టిఎన్జీవోస్ సెక్రెటరీ గగ్గూరి బాలకృష్ణలు మాట్లాడుతూ భారతదేశం లౌకిక రాజ్యమని, అన్ని మతాలను సర్వ సమాన సౌభ్రతత్వంతో అటు ప్రజలు, ఇటు ఉద్యోగస్తులు మెసులుకోవాలని తెలుపుతూ... క్రిస్టమస్ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా జిల్లా నాల్గవ తరగతి సంఘం అధ్యక్షుడు సాధిక్ పాషా, ట్రెజరర్ పడిగ నరసింహారావు మాట్లాడుతూ భిన్నత్వంలో ఎకత్వం అనేది భారతదేశానికి మూలతత్వం అని, దాన్ని భారతీయ పౌరులుగా అందరూ... అన్ని మతాలను గౌరవిస్తూ ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లింగమూర్తి గాంధీ, పాపారావు, శ్రీనివాస్, వెంకట నరసయ్య, మల్లికార్జున్, ప్రసాద్, శ్రీదేవి, లక్ష్మి, చంద్రలేఖ, నిఖిత, శాంత, విజయ్ కుమారి పాల్గొన్నారు.

## అర్ధరాత్రి సమయంలో వృద్ధురాలి పై దాడి

తిరుమల పాలెం నీలగిరి వార్త

ఇంట్లో ఒంటరిగా నిద్రిస్తున్న వృద్ధురాలిపై దాడి చేసి మెడలోని బంగారు గొలుసును గుర్తు తెలియని దుండగులు చోరీ చేసిన ఘటన శుక్రవారం చోటు చేసుకుంది తిరుమలాయపాలెం మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామానికి చెందిన వృద్ధురాలు ఆరేంపుల వెంకమ్మ,భర్త గురువయ్య (లేటు )75 ఒంటరిగా జీవనం సాగిస్తుంది తన కుమారులు ఇరువురు జీవన ఉపాధి నిమిత్తం ఇతర ప్రాంతంలో ఉంటున్నారు శుక్రవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లో నిద్రిస్తున్న వృద్ధురాలిపై రాయితో దాడి చేసి బంగారు గొలుసు మరియు 10 వేల రూపాయల నగదు ఎత్తుకెళ్లారు వృద్ధురాలు రక్తపు మడుగులో స్పృహ తప్పి పడిపోయింది చుట్టుపక్కల వారు తెల్లవారుజామున గమనించి 108 సహాయంతో ఆసుపత్రికి తరలించారు

బాధితురాలు చెప్పిన వివరాల ప్రకారం మధ్యరాత్రి ఎవరు లేని టైం చూసి నాపై గుర్తు తెలియని వ్యక్తులు దాడికి పాల్పడినారని. నా మెడలో ఉన్న బంగారపు గొలుసుని దొంగలించారనిన నా పక్కలో ఉన్న పదివేల రూపాయలు డబ్బులు తీసుకొని బండరాయితో విచక్షణ రహితంగా కొట్టారని ప్రాణాపాస్థితిలో నేను స్పృహకోల్పోయను ఆ వ్యక్తులు ఎవరో తనకు తెలియదని చెప్పడం జరిగింది బాధితురాలి ఫిర్యాదు మేరకు ఈఎస్ఐ కూచిపూడి జగదీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఆర్ ఓ ఆర్ భూ భారతి చట్టం రెవెన్యూ చరిత్రలో నిలిచిపోతుంది

### సాదాబైనామా సామాన్యులకు వరం

### విఆర్ఓల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికె

### భూ భారతి చట్టాన్ని స్వాగతిస్తూ ఖమ్మంలో పూర్వ వీఆర్వోల సంబరాలు

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, డిసెంబర్ 21:

కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన ఆర్ ఓ ఆర్ భూ భారతి చట్టం రెవిన్యూ చరిత్రలో ఒక మైలురాయిగా మిగిలిపోతుందనీ, ఈ చట్టంతోనే రాష్ట్రంలోని 50 లక్షల మంది రైతుల భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని వీఆర్వోల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్ర రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన ఆర్ ఓ ఆర్ భూ భారతి చట్టాన్ని స్వాగతిస్తూ ఖమ్మంలో విఆర్వోల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గరికె ఉపేంద్రరావు ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ప్రభుత్వానికి అనుకూలంగా నినాదాలు చేస్తూ స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా గరికె ఉపేంద్ర రవు మాట్లాడుతూ... గత పది సంవత్సరాలుగా ధరణి అనే మహమ్మారి వలన సుమారుగా 50 లక్షల మంది భూ బాధితులుగా మారి, ప్రభుత్వ పెట్టుబడి సాయం అందక, తీవ్ర నష్టాన్ని అనుభవిస్తున్నారని అన్నారు. మనోవేదనతో ఉన్న రైతులకు నూతన ఆర్ ఓ ఆర్ 2024(భూభారతి)తో రైతులకు భూ హక్కులు కల్పించుటలో, భూ సమస్యలు పరిష్కరించుటలో, స్థానికంగానే, సన్న, చిన్న కారు, దళిత,గిరిజన, నిరుపేద రైతులకు అందుబాటులో గ్రామ, మండల, డివిజన్, మరియు జిల్లా స్థాయిలలోనే 80, 90 శాతం పరిష్కారం అయ్యేలా చట్టం రూపొందించడం గొప్ప విషయమన్నారు. రైతులు తమ భూ సమస్యల పరిష్కారం కోసం అప్పీల్ చేసుకునే విధానం స్థానికంగానే అప్పీల్ చేసుకునే విధానం సులభతరం చేస్తూ, భూ సమస్యల పరిష్కారంలో చిత్తశుద్ధి కలిగిన ప్రభుత్వంగా వారిచ్చిన హామీని ఈ పకడ్బందీ చట్టం ద్వారా నిరూపించుకున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రెవిన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డికి, కృతజ్ఞతలు తెలిపారు. సమస్త ప్రజలకు గ్రామ రెవెన్యూ వ్యవస్థ ద్వారా... న్యాయమైన, నాణ్యమైన, త్వరితగతిన సేవలు అందించుటకు గ్రామ రెవెన్యూ వ్యవస్థను బలోపేతం



చేయుటకు ఈ చట్టంద్వారా ప్రజల యొక్క దయనందిన జీవితంలో ఎంతో ప్రభావితం చూపే విధులను నిర్వహించుటకు గ్రామ రెవెన్యూ ఉద్యోగులను తీసుకురావటం ఒక అద్భుతం

**నూతన ఆర్వోఆర్ చట్టం ద్వారా పూర్వ వీఆర్వోలకు పూర్వ వైభవం రావాలి**

రాష్ట్రంలో నూతన ఆర్వోఆర్ చట్టంతో భూ పరిపాలనలో కొత్త శకం మొదలు అయ్యిందని.. తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు గరికె ఉపేంద్రరావు, లక్ష్మీ నరసింహులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు, నూతన ఆర్వోఆర్ చట్టం-2024 భూభారతి బిల్లు శుక్రవారం అసెంబ్లీలో పాస్ కావడం పట్ల గరికె ఉపేంద్రరావు హర్షం తెలియజేస్తూ.... గ్రామస్థాయిలో భూ రికార్డులు నిర్వహిస్తూ, ప్రభుత్వ భూములు రక్షిస్తూ,అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి కొన్ని దశాబ్దాలుగా సేవలందించి, భూ సమస్యల పరిష్కారంలో, ప్రజా సమస్యల పరిష్కారంలో, ప్రజాభివృద్ధిలో, ఎన్నికల విధుల్లో, శాంతిభద్రతల పరిరక్షణలో, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు, ప్రజలకు చేదోడువాదోడుగా ఉండి ప్రభుత్వ అధికారిగా విశిష్ట సేవలు అందించి ప్రజలలో అంతర్భాగంగా ఉన్న మాకు... మరలా తిరిగి గ్రామస్థాయి రెవెన్యూ వ్యవస్థ బలోపేతం అవుతుంటే ఎంతో ఆనందంగా ఉండి, మనస్సు పులకరించిపోతుంది. గత కేసిఆర్ ప్రభుత్వంలో పది సంవత్సరాలుగా మాపై దుష్ప్రచారం చేసి ప్రజలకు మాకు మధ్యఅఘాదాన్ని సృష్టించి మమ్మలను చెట్టుకొకరిని ,పుట్టకొకరిని చేశారు , రెండు దశాబ్దాలకు పైగా ఉన్న మా సర్వీసును కోల్పోయాము, మా పే ప్రొటెక్షన్ కోల్పోయాము, పదోన్నతులు కోల్పోయాము, దిగువ స్థాయి పోస్టులకు పంపిస్తూ డి గ్రేట్ చేయబడ్డాము, ఎంతో మనోవేదనతో, ఆందోళన జీవితాన్ని గడుపుతున్నాం, ఇప్పుడు నేటి ప్రజా ప్రభుత్వం తిరిగి గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొల్పుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు, ప్రజలకు మెరుగైన, నాణ్యమైన రెవెన్యూ సేవలను అందించేందుకు నూతన ఆర్వోఆర్ 2024 భూభారతి చట్టాన్ని తెచ్చిందన్నారు. చట్టాన్ని తెచ్చినందుకు సీఎం రేవంత్‌రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, చట్ట రూప కల్పనలో రెవెన్యూ కార్యదర్శి, సీసీఎల్ఏ నవీన్‌మిట్టల్, భూ చట్టాల నిపుణులు భూమి సునీల్‌కుమార్, రెవిన్యూ ఎక్స్పర్ట్ వి లచ్చిరెడ్డి ఎంతో కృషి చేశారన్నారు. వీరందరికీ పేరు పేరున అభినందనలు, కృతజతలు తెలుపుతున్నామన్నారు. రెండు దశాబ్దాలకుపైగా గ్రామస్థాయి రెవిన్యూ విధులు నిర్వహించిన వీఆర్వోలకు రెవెన్యూ చట్టాలపై పరిపూర్ణమైన అవగాహన కలిగి ఉన్నారని, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కావాలనే తన ఉద్దేశాలు నెరవేర్చుకోవడం కోసం మాపై దుష్ప్రచారం చేసి మా ఉద్యోగాలు ఆగం చేశారని, పూర్వ విఆర్వోలకు ఎటువంటి షరతులు లేకుండా ఆప్షన్ పద్ధతిలో 5139 మందిని రెవెన్యూ శాఖలోకి తీసుకొని సర్వీస్ ప్రొటెక్షన్,పే ప్రొటెక్షన్, కామన్ సీనియారిటీ ద్వారా పదోన్నతులు కల్పించాలని, ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సంబరాల్లో గరికె ఉపేంద్రరావు షేక్ జానీ మియా, వజ్జా మారావు,ధరావత్ భాస్కర్, నెల్లూరి లవన్ కుమార్, శీలం వెంకటేశ్వర్లు, పద్దం వెంగళరావు, దన్నూరి బాలరాజు, వాంకుడోత్ వెంకన్న, ఆంగోత్ ఉపేందర్, చిన్న వీరభద్రం, లింగరాజు తదితరులు పాల్గొన్నారు.